10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు | పల్నాడు | తిరుపతి
బాపట్ల | ప్రకాశం | నెల్లూరు

## నారా లోకేష్ సారు..

# సాయం చేయండి సారూ..

### ఏపీ టెట్ ఫలితాలతో ఆందోళనలో అభ్యర్థులు

### నిరుద్యోగ ఉపాధ్యాయ ఉద్యోగార్థుల ఆశలన్నీ.., మంత్రి నారా లోకేష్ పైనే...

### టెట్ కమ్ టి ఆర్ టి ప్రకటి స్తారేమోనని ఎదురుచూపులు




**చీరాల, నవంబర్ 05, పెన్ పవర్**

రాత్రనక.., పగలనకా, ఎండనకా.., వాననకా..., కు టుంబాలకు దూరంగా.., ఉపా ధ్యాయ ఉద్యోగాన్ని సాధించా లనే లక్ష్యంతో, తమ ప్రాంతా లకు దూరంగా ఉన్న కోచింగ్ సెంటర్ లలో, ఎన్నో ఏళ్లుగా నానా అవస్థలు పడుతున్న, నిరుద్యోగ ఉపాధ్యాయ ఉద్యో గార్థులు, జులై 2024 టెట్ ఫలితాలతో తీవ్ర ఆందోళనలో మునిగిపోయారు. గత ప్రభు త్వ వైఫల్యం వలన, ఎన్నో ఏళ్లుగా డీఎస్సీ నోటిఫికేషన్ లేక, ఎప్పుడు వస్తుందో తెలి యక, నరకయాతన అనుభ వించారు. ఈలోగా కూటమి ప్రభుత్వం రావడం, టెట్, ఆ తర్వాత మెగా డీఎస్సీ ప్రకటించడంతో, ఆశలు చిగురించాయి. వయోపరిమితి దాటిపోతున్న నిరుద్యోగ ఉపాధ్యాయ ఉద్యోగార్థులు, చావో..,రేవో.., అన్న చందాన, కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ, కోచింగ్ సెంటర్లకే పరి మితమై, యుద్ధ సైనికుల్లా, డీఎస్సీ సాధించేందుకు, అహర్నిశలు శ్రమిస్తున్నారు. కానీ ఈ లోగా నిర్వహించిన టెట్ లో అర్హత సాధించలేని వారు, అయోమయంలోనూ, ఆందోళనలోనూ పడిపోయారు. ఒకవేళ అంటే టెట్ లో క్వాలిఫై కాకపోతే, ఇక మా జీవితం వృధా యేనా?, తర్వాత డీఎస్సీ ప్రకటించేది ఎప్పుడో.,అప్పటికి మా వయో పరిమితి దాటి పో తుందని, నిరాశ నిస్పృహలలో కూరుకుపోయారు. టెట్ క్వాలిఫై అయితే, అందులో 20 శాతం, మిగిలిన 80 శాతం డి ఎస్సీలో సాధించిన మార్కుల ఆధారంగా ఎంపిక అయ్యేలా, గతంలో టెట్ కమ్ టి ఆర్ టి నిర్వహించినట్లుగా, ఈసారి కూడా నిర్వహిస్తే, కొన్ని వేల మంది జీవితాలలో వెలుగు నింపిన ఘనత, మంత్రి నారా లోకేష్ కే దక్కుతుందని, వారు ఆశగా కోరుకుంటూ, లోకేష్ సారూ.., సాయం చేయండి సారూ..., అంటూ..,కన్నీళ్ళతో వేడుకుంటున్నారు.

**సమస్య వచ్చింది ఇలా...:** ఏపీ టెట్ జూలై 2024 పరీక్షకు, 3,68,661 మంది హాజరు కాగా,వారిలో కేవలం 50.79 శాతం మంది అనగా 1,87,256 మాత్రమే, టెట్ క్వాలిఫై అయ్యారు. అంటే ఇంచుమించు సగం మంది మాత్రమే ఉపాధ్యాయ అర్హత పరీక్ష గట్టెక్కారు. ఒకవేళ టెట్ క్వాలిఫై అయినవారే, డిఎస్సీ రాసేందుకు అర్హులైతే, మిగిలిన సగం మంది పరిస్థితి అంధకార మయంగా మారనుంది. అదే టెట్ కమ్ టిఆర్ టి నిర్వహిస్తే, మరోసారి టెట్ లో, క్వాలిఫై కాని అభ్యర్థులందరికీ కూడా, మరోసారి టెట్ లో క్వాలిఫై అయ్యేందుకు, ప్రయత్నించి అవకాశం ఇచ్చిన ఘనత, కూ టమి ప్రభుత్వంకు జీవితాం తం, నిరుద్యోగ ఉపాధ్యాయ ఉద్యోగార్దులు రుణపడే అవ కాశం ఉంది. డీఎస్సీ పరీక్ష ఎటూ నిర్వహించాలి కాబట్టి, ఒకేసారి డీఎస్సీ బదులుగా టెట్ కమ్ టి ఆర్ టి నిర్వహిస్తే, పరీక్ష నిర్వహణకు, ప్రభుత్వా నికి ఇబ్బంది అంటూ ఉండదు. అంతేకాక టెట్ క్వాలిఫై కాలేక, నిరాశ, నిస్పృహలలో కూరుకు పోయిన 1,81,405 మంది జీ వితాలలో వెలుగు నింపిన వారవుతారని, మంత్రి లోకేష్ తీసుకునే నిర్ణయంపైనే, తమ జీవితాలు ఆధారపడి ఉన్నా యని, ఆరో తేదీ మంత్రి లోకే ష్ చేయబోయే ప్రకటనపై, ఎంతో ఆశగా నిరీక్షిస్తున్నారు.

**ఆశలన్నీ మంత్రి లోకేష్ పైనే...:** టెట్ క్వాలిఫై అయినా.., కాక పోయినా డీఎస్సీ రాసేందుకు అవకాశం ఇచ్చేలా, లేదా టెట్ కమ్ టి ఆర్ టి పరీక్ష నిర్వహిం చేలా, మంత్రి నారా లోకేష్ నిర్ణయం తీసుకుంటారని, వయోపరిమితి అయిపోతున్న తరుణంలో తమ జీవితాలలో వెలుగు నింపుతారని, వేల మంది నిరుద్యోగ ఉపాధ్యాయ ఉద్యోగార్దులు, ఈ నెల ఆరవ తేదీ లోకేష్ చేయబోయే ప్రక టనపైనే, తమ జీవితాల భవి ష్యత్తు,ఆధారపడి ఉందంటూ, ఆశగా ఎదురు చూస్తున్నారు. ఖచ్చితంగా మంత్రి లోకేష్ తమ గోడు వింటారని తమకు న్యాయం చేస్తారన్న ఆశాభావా న్ని వారు వ్యక్తం చేస్తున్నారు.

### కొమరోలు ఇన్చార్జి ఏపిఎంగా రంగనాయకులు

# పెన్ పవర్ కథనానికి స్పందన

**కొమరోలులో ఏపీఎం కుర్చీ ఖాళీతో ఇబ్బందులు పడుతున్నారంటూ పెన్ పవర్ లో వెలువడిన వార్త కథనం. పెన్ పవర్ కథనానికి స్పందించిన అధికారులు. కంభం వెలుగు కార్యాలయంలో ఎల్సీగా పనిచేస్తున్న రంగనాయకులకు కొమరోలు ఏపిఎం ఇన్చార్జి బాధ్యతలు.**


కొమరోలులో ఏపీఎం కుర్చీ ఖాళితో ఇబ్బందులు పడుతున్న మహిళలు

కొమరోలు వెలుగు కార్యాలయంలో పనిచేస్తున్న పాండురంగ ప్రసాద్ కృష్ణా జిల్లాకు బదిలీ.
ఒంగోలు విలువ కార్యాలయంలో పనిచేస్తున్న ఆశాలత ను కొమరోలు ఏపిఎంగా నియామకం
దీర్ఘకాలిక మెడికల్ ఈ పై వెళ్లిన ఆశాలత
ఏపీఎం కుర్చీ ఖాళీతో ఇబ్బందులు పడుతున్న పొదుపు సంఘాల మహిళలు.

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 5**

కొమరోలు లోని ఏపీఎం కుర్చీ ఖాళీగా ఉందంటూ ఇటీవల పెన్ పవర్ దిన పత్రికలో వెలువడిన వార్త కథనానికి విశేష స్పందన లభించింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా కొమరోలు లోని వెలుగు కార్యాలయంలో ఏపీఎంగా పనిచేస్తున్న పాండురంగ ప్రసాద్ ను కృష్ణ జిల్లాకు ఇటీవల బదిలీ చేశారు. అయితే ఆయన స్థానంలో మరొకరిని నియమించకపోవడంతో గత నెల నుంచి ఏపిఎం కుర్చీ ఖాళీగా ఉంటున్నది. దీనితో పొదుపు సంఘాల మహిళలు, వివో ఏలు ,గ్రామ సంఘం ప్రతినిధులు, సీసీలు కార్యాలయ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. సదరుఅంశాన్ని వివరిస్తూ గత నెల 28న పెన్ పవర్ దినపత్రికలో "కొమరోలులో ఏపిఎం కుర్చీ ఖాళీలతో ఇబ్బందులు పడుతున్న మహిళలు" అనే శీర్షికతో వార్తా కథనం వెలువడిన విషయం పాఠకులకు విదితమే. సదరు వార్తా కథనానికి స్పందించిన సంబంధిత శాఖ అధికారులు కంభం వెలుగు కార్యాలయంలో (డి ఎం జి) ఎల్ .సి గా పనిచేస్తున్న రంగనాయకులు కు కొమరోలు ఏపిఎం ఇన్చార్జి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లుగా తెలిసింది. దీనితో మండలంలోని పొదుపు సంఘాల మహిళలు, వివోఏలు, గ్రామ సంఘం అధ్యక్షులు కార్యాలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ, వార్తా కథనం ప్రచురించిన పెన్ పవర్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలుపుతున్నారు.

### బాపట్ల జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా

# చర్యలు తీసుకుంటాం

### జిల్లా ఇన్చార్జి మంత్రి గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి






**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల నవంబర్ 5:**

జిల్లా ఇన్చార్జి మంత్రి పార్థసారథి మంగళవారం జిల్లాకు తొలిసారిగా రావడంతో ఘన స్వాగతం లభించింది. పీవీపాలెం యాజలి వద్ద గుంతల రహిత కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి పార్థసారథి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కలిసి భూమి పూజ చేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో కలిసి తేనీరు తాగుతూ వారి సాధక బాధలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్యం పనిముట్ల వివరాలపై ఆరా తీశారు. వేతనాల చెల్లింపులు, వారి కుటుంబ పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాపట్ల జిల్లాలోని 2,200 మంది పారిశుద్ధ్య కార్మికులకు పనిముట్లు, ప్రాథమిక వైద్య కిట్లు ఇవ్వడానికి రూ.46 లక్షలు నిధులు అవసరమని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన మంత్రి పార్థసారథి కలెక్టర్ తో మాట్లాడి తక్షణమే జిల్లా మినరల్ ఫండ్ నుంచి నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పారిశుద్ధ్య కార్మికులు జిల్లా ఇన్చార్జి మంత్రిని ఘనంగా సత్కరించారు. జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని జిల్లా ఇన్చార్జి మంత్రి పార్థసారథి తెలిపారు. జిల్లా అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానన్నారు. ప్రజా ప్రతినిదులందరితో కలిసి పనిచేస్తామన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన భూముల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు అలాగే పర్యాటకానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని ఆయన వివరించారు. గుంతలను యుద్ధ ప్రాతిపదికన పూడ్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. సుఖమైన ప్రయాణం కొరకు గుంతల రహిత కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.826 కోట్ల నిధులు కేటాయించిందన్నారు. నెల రోజుల్లో ప్రయాణికులకు ఇబ్బంది లేని రోడ్లను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. సూపర్ సిక్స్ హామీలలో భాగంగా దీపం పథకం-2 ని ప్రారంభించామని, ఒకదాని వెంట మరొకటి హామీలన్నీ అమలు చేస్తామన్నారు. బాపట్ల జిల్లాలో వ్యవసాయం, ఆక్వా రంగాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. పర్యాటక ప్రాంతమైన బాపట్ల జిల్లాలో విస్తారమైన అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు మరింతగా లభిస్తాయన్నారు. రహదారులపై సుఖ ప్రయాణం కొరకు ప్రభుత్వం గుంతలు పూడ్చే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల నియోజకవర్గంలో రూ.3.24 కోట్ల నిధులతో పనులు జరుగుతున్నాయన్నారు. యాజిలీ ఖాజీపాలెం రహదారిని రూ.39 లక్షల నిధులతో మరమ్మతులు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య, ఆర్ అండ్ బి ఈఇ గీతారాణి, డిపిఓ ప్రభాకర్, ఆర్డీవో పి గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల అర్జీలను క్షేత్రస్థాయి

# అధికారులు పరిశీలించాలి




**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 5**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం అర్జీలు సహేతుకంగా పరిష్కారం అయ్యేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత సంబంధిత డివిజన్ సబ్ కలెక్టర్, ఆర్డీవోలదేనని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. మంగళవారం ఒంగోలు డివిజన్ పరిధిలోని రెవెన్యూ అధికారులతో స్థానిక ప్రకాశం జిల్లాలోని గ్రీవెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్. ఆర్.గోపాలకృష్ణతో కలిసి ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ అర్జీలను క్షేత్రస్థాయి అధికారులు పరిష్కరిస్తున్న తీరును ఆయా డివిజన్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని దిశానిర్దేశం చేశారు. 'మీకోసం' అర్జీలను పరిష్కరిస్తున్న తీరుపై ఆడిట్ కూడా జరుగుతున్నట్లు చెప్పారు. రెవెన్యూ సమస్యలపై వస్తున్న అర్జీలు తగ్గుముఖం పట్టాయని,వచ్చిన ప్రతి అర్జీని సహేతుకంగా,సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని,సరైన ఎండార్స్మెంట్ ఇవ్వాలని చెప్పారు. మీకోసం అర్జీలను పరిష్కరిస్తున్న తీరును రాష్ట్ర స్థాయి నుంచి ప్రభుత్వం కూడా పర్యవేక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ దృష్ట్యా క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరును ఆయా డివిజన్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రతిరోజూ ఒక గంట పాటు మీకోసం అర్జీలపై దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు.అర్జీదారులు సంతృప్తి చెందేలా ఎండార్స్మెంట్ ఇవ్వాలని చెప్పారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్జీల పరిష్కార గడువు చివరి తేదీ వరకు వేచి చూడకుండా సాధ్యమైనంత వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. సాగునీటి సంఘాలకు ఎన్నికలు ఉన్నందున నీటి వనరులు కబ్జాకు గురికాకుండా చూడాలనీ ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డి.ఆర్.ఓ.బి.చిన ఓబులేసు, డీ.ఎస్.వో. పద్మశ్రీ, ఆర్.డి.ఓ లక్ష్మి ప్రసన్న, తహసిల్దార్లు, డిప్యూటీ తహసీల్దారులు, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్లు,సర్వేయర్లు, కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.



# సంక్షేమ హాస్టళ్ళలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఆకస్మిక తనిఖీ

**ఉరుస్తున్న భవనాలు, వంటగదుల పరిశీలన -అందుతున్న సౌకర్యాలపై విద్యార్థులతో ఆరా**

**ఎస్సీ బాలికల నూతన వసతి భవనముతో పాటు బాలుర వసతి గృహాలలో ఏర్పాట్లకు ఆదేశాలు**





**పలమనేరు నవంబరు 05,(పెన్ పవర్)**

పట్టణంలోని సంక్షేమ హాస్టళ్ళను శాసన సభ్యులు అమరనాథ రెడ్డి మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు.మొదట స్థానిక గుడియాత్తం రోడ్డులోని బీసీహాస్టల్ ను తనిఖీ చేసిన ఆయన అక్కడ అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు.హాస్టల్ భవనాలు పెచ్చులు ఉండడంతో పాటు వర్షాలు పడ్డప్పుడు పలుగదులు ఉరుస్తున్న విషయం ఆయన దృష్టికి రావడంతో అన్ని గదులను పరిశీలించారు. అదేవిధంగా స్నానపు గదులు,మరుగుదొడ్లు, పైప్ లైన్లతో పాటు వంటగదులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా హాస్టల్లో అందుతున్న సౌకర్యాలు,మెనూ పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్సీ-1, ఎస్సీ- 2 బాలుర వసతి గృహాలను సైతం ఆయన పరిశీలించారు. అక్కడి విద్యార్థుల సంఖ్య తక్కువ ఉండడానికి గల కారణాలను వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులకు కల్పించాల్సిన అంశాలను ఆరా తీశారు.తదనంతరం లక్ష్మీనగర్ కాలనీలోని ఎస్సీబాలికల వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేశారు.హాస్టల్లో వార్డెన్ లేకపో వడంపై అసహనం వ్యక్తం చేశారు.విద్యార్థినీలకు అందుతున్న అల్పా హారాన్ని పరిశీలించి సక్రమంగా మెనూ అందిస్తున్నారా లేదా అని విద్యార్థుల నుండి వివరాలు రాబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... పట్టణంలోని వసతి గృహాలను ఏర్పాటుచేసి దశాబ్దాలు గడుస్తుం డడంతో కొన్ని భవనాలకు మరమ్మత్తులు మరియు ఎస్సీ బాలికల కొరకు నూతన వసతి భవనాన్ని నిర్మించనున్నామన్నారు. గత టిడిపి ప్రభుత్వ హ యాంలోనే నూతన భవన ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయిం చామని కాబట్టి త్వరలోనే విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పి స్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ విద్యాసాగర్, పలమ నేరు సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి.బాలాజీ,పట్టణ నాయకులు ఆర్.బి.సి.కుట్టి,గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడు, నాగరాజు, కృష్ణమూర్తి గౌడు, బి.ఆర్.సి.కుమార్,కోటి,నదీమ్, సుధాకర్,సుబ్బు, జగన్ లతో పాటు హాస్టల్ వార్డెన్ సోమసుందరం రెడ్డి,ఇతర వార్డెన్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ పార్టీ సభ్యత్వాన్ని విజయవంతం చేయాలి



**పలమనేరు నవంబరు 05,(పెన్ పవర్)**

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి సూచించారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు రూ.లక్షతో మొట్ట మొదటి పార్టీ శాశ్వత సభ్యత్వ నమోదును చేసుకున్నారు.దీంతో సభ్యత్వ నమోదు కార్డును ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆయనకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పార్టీ సభ్యత్వ నమోదు పొందడం వల్లఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. భీమా సౌకర్యంతో పాటు ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వాములయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి నియోజకవర్గంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి రాష్ట్రస్థాయిలో గుర్తింపును తీసుకురావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.బి.సి కుట్టి,సుబ్రహ్మణ్యం గౌడ్,ఖాజాపీర్ నాగరాజు,మదన్, శ్రీధర్,మాబాషా, కిరణ్, చిన్నీ,సుధాకర్, సురేష్,సురేంద్ర మరియు పర్వీన్ తదితరులు ఉన్నారు.

# రంగస్థల నటనకు బండారు ఓ ప్రత్యేకం



**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 5**

నట చూడామణి ప్రముఖ రంగస్థల కళాకారుడు బండారు రామారావు 48వ వర్ధంతి సందర్భంగా శ్రీరామ నాట్యమండలి ఆధ్వర్యంలో ఒంగోలులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు కళాకారులు నివాళులర్పించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన చీమకుర్తి జడ్పిటిసి సభ్యులు వేమా. శ్రీనివాసరావు మాట్లాడుతూ రంగస్థల నటనలో ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న వారిలో బండారు రామారావు ఒకరని,ఎన్ని పాత్రలు పోషించిన కళ్ళకు కట్టినట్టు నటించడంలో ఆయన దిట్టన్నారు. స్టేజిపై ఆయన పాత్రను పోషించే సమయంలో ప్రజలు కూడా ఆ పాత్రలో లీనమయ్యేలా నటించడంలో బండారు రామారావుకె సాధ్యమని రంగస్థల నటనలో ఆయన లేని లోటు కనిపిస్తుందని,అన్నారు.

# శ్రీ ఆనంద ఆశ్రమంలో ఘనంగా నాగుల చవితి మహోత్సవాలు




**దొనకొండ నవంబర్ 05 పెన్ పవర్**

మండల కేంద్రంలోని అంబేద్కర్ బొమ్మ సర్కిల్లో నాగుల చవితి సందర్భంగా ఆశ్రమంలో వేంచేసియున్న శ్రీ నాగేంద్ర స్వామి వార్లకు పంచామృత అభిషేకాలు నాగేంద్ర స్వామి అష్టోత్తర శతనామావళి శోడ శోభచార పూజలు విశేష పూజలు నిర్వహించి పండ్లు ఫలాలు మహా నైవేద్యములు సమర్పించి సామూహిక హారతులు ఇచ్చారు తదనంతరం వచ్చిన భక్తులకు మణి బాబు శర్మ తీర్థప్రసాదాలు అందించారు కురిచేడు గ్రామ వాస్తవ్యులు గోపాలని సుబ్బారావు లక్ష్మీపార్వతి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని వచ్చిన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు వచ్చిన భక్తులకు శ్రీ భైరవానంద స్వామి అన్ని వసతులు ఏర్పాటు చేశారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

## ఎంపీడీవో వసంత్ కుమార్ నాయక్



**పుల్లల చెరువు పెన్ పవర్ నవంబర్ 5**

వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకాన్ని క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాలని వెలుగు విఒఎ లకు పుల్లల చెరువు ఎంపీడీవో వసంత్ రావు నాయక్ ఆదేశించారు. ఉల్లాస్ కార్యక్రమంపై మండల స్థాయి కమిటీ కన్వర్జెన్స్ సమావేశం పుల్లల చెరువు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణ అవగాహన, కుటుంబ సంక్షేమంతో పాటు తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటం ఉల్లాస్ పథకం లక్ష్యాలన్నారు. వృత్తి నైపుణ్య అభివృద్ధి, ప్రాథమిక విద్య, సమానత్వాన్ని అందించటంతో పాటు సంపూర్ణ వయోజన విద్య కోర్సుల ద్వారా నిరంతర విద్యను ప్రోత్సహించడం ఉల్లాస్ పథకం లక్ష్యాలని వివరించారు.గ్రామాల్లో నిరక్షరాస్యులను గుర్తించి ఉల్లాస్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. నిరక్షరాస్యులకు బోధించేందుకు ఆసక్తి ఉన్న స్వచ్ఛంద టీచర్లను గుర్తించాలని,నవంబర్ 5వ తేదీ నుంచి తరగతులను ప్రారంభించారు. తరగతుల నిర్వహణకు పాఠశాలల్లో, ప్రభుత్వ, కమ్యూనిటీ కార్యాలయాల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో అనుకూలమైన ప్రాంతాలను, డిజిటల్ కంటెంట్‌తో బోధించేందుకు కంప్యూటర్ టీవీలున్న గదులను గుర్తించాలన్నారు. నిరక్షరాస్యులకు నవంబర్ 2 నుండి వచ్చే ఏడాది మార్చి 25 వరకు ప్రతిరోజు 2 గంటలపాటు మొత్తం 200 గంటల బోధన నిర్వహించాలన్నారు. మూడేళ్ల పాటు జరిగే కార్యక్రమంలో ఉద్యోగులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, సామాజిక కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం డిఆర్డీఏ, ఐసిడిఎస్, విద్యాశాఖ, పంచాయత్ రాజ్, సమాచార పౌరసంబంధాల శాఖల సమన్వయంతో ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో ఎంపీపీ కందుల వెంకటయ్య, ఎపిఎం వెంకటయ్య, అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్,సీసీలు,వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరుచుకోవాలి

## మండల వ్యవసాయాధికారి జైనులాబ్దీన్




**పొదిలి, పెన్ పవర్ నవంబర్ 5**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన రైతులందరూ సద్వినియోగపరుచుకోవాలని మండల వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దీన్ కోరారు మంగళవారం నాడు మండలంలోని వేలూరు, ఉప్పలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి జైనులాబ్దీన్ ఆయా గ్రామాల్లోని రైతులతో సమావేశం జరిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ను వివరించడంతోపాటు వ్యవసా యకంగా రైతులకు పలు సలహాలు సూచనలు అందజేశారు అనంతరం ఆయా గ్రామాల్లోని రైతులు సాగు చేసిన పంటలను వ్యవసాయ అధికారి జైను లాబ్దిన్ స్వయంగా పరిశీలించి, పంటల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బందితోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా లో శనగ,మినుము, వరి, జొన్న, మొక్కజొన్న, ఎండు మిరప పంటలు పంటకు బీమా పథకం వర్తిస్తుంది

## సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్




**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 5**

గిద్దలూరు మండలం లో కొమ్మునూరు, తాళ్లపల్లి గ్రామాల్లో లో మంగళవారం మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ వ్యవసాయ సంచాలకులు డి. బాలాజీ నాయక్, పాల్గొని మాట్లాడుతూ రబీ 2024-25 సీజన్ లో ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద రైతులు స్వతహాగా రైతులే పంట భీమా కి రైతు వాటా ప్రీమియం చెల్లించాలన్నారు . ఈ సీజన్ లో ప్రకాశం జిల్లా లో శనగ, మినుము, వరి, జొన్న, మొక్క జొన్న, ఎండు మిరప మొదలైన పంటలు పంటల బీమా పథకం కింద వర్తిస్థాయని తెలిపారు. పంటలు భీమా చేయదల్చిన వారు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకాలు, పంట ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబర్ మొదలైనవి తీసుకొని దగ్గర లోని మీ-సేవ, సి ఎస్ సి సెంటర్, బ్యాంక్ లు మొదలైన చోట పంట భీమా కి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పై పంటలు వేసిన రైతులు తప్పనిసరిగా పంట భీమా కి నమోదు చేసుకోవాలని సూచించారు. పంట భీమా శనగ, జొన్న, మొక్క జొన్న, ఎండు మిరప , మినుములు పంటలు కి 15. డిసెంబర్2024 వరకు ,వరి పంట కి 31.డిసెంబర్2024 వరకు గడువు తేదీ అని తెలిపారు. శనగ పంట కి ఎకరాకి రూ. 368/-, మినుములు కి రూ.103/-, జొన్న కి రూ. 60/-, మొక్క జొన్న కి రూ.105/-, వరి కి 215/- ఎండు మిరప కి రూ.525/- ఎకరాకి కట్టి పంట భీమా కి నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ ప్రస్తుతం కంది పంట కల్లె నుండి పూత దశలో ఉన్నదని. ఈ దశలో మారుక మచ్చల పురుగు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు రైతులు మొదట వేప నూనె 500 మి.లీ ఎకరాకు క్లోరిపైరిపాస్ 400 మి. లీ తో కలిపి పిచికారి చేసిన యెడల వాటి యొక్క గుడ్డు దశలో ఉన్న పురుగు సులభంగా అరికట్ట వచ్చని తెలిపారు. తరువాత దశలలో ఎమామెక్టిన్ బెంజోయేట్ 5% ఎస్ జి 80 గ్రా. ఎకరాకు, ఆ తర్వాత దశలో పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే కొరాజెన్ 60 మి. లి లేదా ఫేమ్ 30-40 మి.లి పిచికారీ చేసిన యడల మారుక మచ్చల పురుగు ను సమర్థవంతంగా అరికట్ట వచ్చని తెలిపారు. గ్రామ సభ అనంతరం కంది,పత్తి మొదలైన పంటలు క్షేత్ర స్థాయిలో పరిశీలన గావించి ఆ పంటలలో వచ్చు చీడ పీడలు , వాటి నివారణ చర్యలు రైతుల కు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మునూరు గ్రామ సర్పంచ్ కర్నాటి రామసుబ్బారెడ్డి గారు,విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు నబి యునస్ , మస్తాన్ వలి, వెటర్నరీ సహాయకులు స్వర్ణ, మోహన్ మరియు రైతులు పాల్గొన్నారు.

# అక్క పల్లెలో 15 క్వార్టర్ల మద్యం స్వాధీనం -ఒకరు అరెస్ట్

**బేస్తవారిపేట,పెన్ పవర్ నవంబర్ 5:**

బేస్తవారిపేట మండలంలోని అక్కపల్లె గ్రామంలో అక్రమంగా బెల్ట్ షాపు ద్వారా మద్యాన్ని విక్రయిస్తున్న ఓ వ్యక్తిని మంగళవారం అదుపు లోని తీసుకొని 15 క్వాటర్ల మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు. అరెస్ట్ చేసిన వ్యక్తిని కోర్టులో హాజరు పరచనున్నట్లు పేర్కొన్నారు. బేస్తవారిపేట మండలంలో ఎక్కడైనా బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు సాగిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రవీంద్రారెడ్డి తెలిపారు.



# రైతులు పొగాకుకు ప్రత్యామ్నాయ సాగు చేయాలి

## బేస్తవారిపేట వ్యవసాయ అధికారిని జక్కం మెర్సీ

**బేస్తవారిపేట, పెన్ పవర్ నవంబర్ 5**

బేస్తవారిపేట మండలంలోని గలిజేరుగుల్ల రైతు సేవా కేంద్రం పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి జక్కం మెర్సీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జక్కం మెర్సీ మాట్లాడుతూ జిల్లాలోని రైతులు పొగాకు సాగుపై ఎక్కువ దృష్టి సారించారని, ఏడది పొగాకు ధరలు తగ్గే అవకాశం ఉందన్నారు. పొగాకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులను దృష్టి సారించి సాగు చేసుకోవాలన్నారు.ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ఈ సంవత్సరం రబీ నుంచి రైతులే మీసేవ లేదా బ్యాంకు లేదా సిఎస్సి సెంటర్ ద్వారా ప్రీమియం చెల్లించి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలియజేశారు.



ఇందుకుగాను డిసెంబర్ 15 చివరి తేదీ అని తెలిపారు. శనగ, మిరప,వరి,మినుము,మొక్కజొన్న ,జొన్న మొదలగు పంటలకు ఇన్సూరెన్స్ వర్తిస్తాయన్నారు.మొక్కజొన్నను విత్తన ఉత్పత్తి కింద సాగు చేసే రైతులు సదరు కంపెనీ ద్వారా కచ్చితంగా కంపెనీల నుండి అగ్రిమెంటు చేయించుకోవాలని తెలియజేశారు.ఉద్యానవనశాఖ హెచ్ఈఓ శేషగిరి మాట్లాడుతూ ప్రభుత్వం 90 శాతం సబ్సిడీపై డ్రిప్పు మరియు స్ప్రింక్లర్ లు అందిస్తుందని తెలిపారు. డ్రిప్పు మరియు సింక్లర్లు అవసరమైన రైతులు స్థానిక సంప్రదించి తన ఖర్చు చేసుకోవాలన్నారు.అలాగే రైతులు పంటల సాగుకు మల్చింగ్ వేసుకుంటే ఒక హెక్టార్ కు 16 వేల రూపాయల సబ్సిడీ వస్తుందని తెలియజేశారు.కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల నిర్మాణానికి ప్రథమ ప్రాధాన్యం

## యడ్లపాడు మండలంలో రూ.22 లక్షలతో రోడ్ల నిర్మాణానికి శంఖు స్థాపన

## ప్రత్తిపాటికి ఘన స్వాగతం పలికిన గుత్తావారిపాలెం, కారుచోల గ్రామస్తులు







**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 05**


నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా ఇది మంచి ప్రభుత్వమంటూ ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని, గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల నిర్మాణానికి ప్రథమ ప్రాధాన్యమిస్తున్నామని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఈ సందర్భంగా తెలిపారు. యడ్లపాడు మండలంలోని గుత్తావారిపాలెం, కారుచోల గ్రామాల్లో రూ.22 లక్షల నిధులతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి మంగళవారం శంఖు స్థాపన చేశారు. తొలుత ఆయా గ్రామాల్లోకి వచ్చిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ రాష్ట్రంలో గుంతలులేని రోడ్లను ప్రజలకు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.4500 కోట్లతో రోడ్లను, మౌలిక వసతులను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాలను తీర్చుదిద్దుతున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని చెప్పారు. ప్రస్తుతం గ్రామాల్లో రోడ్లను చూస్తుంటే అభివృద్ధి 20 ఏళ్లు వెనక్కు వెళ్లినట్లు కనిపిస్తోందని, దీనికి గత వైసీపీ అసమర్థ పరిపాలనే కారణమని మండిపడ్డారు. కారుచోల, గుత్తావారిపాలెం గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఆర్ అండ్ బీ అధికారులు పాల్గొన్నారు.

## మంచి ప్రభుత్వంలో మేము సైతమంటూ ముందుకొచ్చిన చిలకలూరిపేట టీడీపీ నేతలు

**సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ.50 లక్షలు, అన్న క్యాంటీన్ల నిర్వహణకు రూ.10 లక్షల చొప్పున విరాళం**

**ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబుకు విరాళం అందజేత**

**దాతలను అభినందించిన సీఎం చంద్రబాబు**



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 05 :**

రాష్ట్రంలో పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కష్టపడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పానికి,ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో తాము సైతమంటూ ముందుకొచ్చిన చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు.ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ని కలిసిన పార్టీ నేతలు గడ్డం బుచ్చారావు, మువ్వ నరేంద్ర, బొబ్బ సాంబశివరావు, గడ్డం శివశంకర్, కోట సత్యనారాయణ, కోట అనూష, గడ్డం రాఘవా చౌదరి, పీవీ సుబ్రమణ్యంలు ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ.50 లక్షల చెక్కును ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా సీఎం నారా చంద్రబాబు నాయుడు అందజేశారు. వీరితోపాటు సిస్లీ పౌల్ట్రీ, సాదినేని నాగేశ్వరావు, ఎస్.నాగేశ్వరరావు, రేణుక తదితర నేతలు అన్న క్యాంటీన్ల నిర్వహణకు రూ.10 లక్షల చెక్కును సీఎం నారా చంద్రబాబు నాయుడు కు ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా అందించారు. కేవలం ఐదు నెలల కాలంలోనే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న మంచి ప్రభుత్వానికి చేయూతనివ్వడం అభినందనీయమని సీఎం నారా చంద్రబాబు నాయుడు పార్టీ నేతలను ప్రశంసించారు. చిలకలూరిపేటలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో పార్టీని మరింత పటిష్టంగా చేయాలని సూచించారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి చిలకలూరిపేట నాయకులు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు.

## కొమరోలులో ఈనెల 6వ తేదీ విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు సరఫరా నిలిపివేత.**

**కొమరోలు, గోపానిపల్లె, సరివి రెడ్డి పల్లె, పురుషోత్తమునిపల్లి ,కే బొంతపల్లి, తాతిరెడ్డి పల్లె గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేత.**

**విద్యుత్ లైన్ల మరమ్మత్తు కారణంగా విద్యుత్ సరఫరా కు అంతరాయం.**

**విద్యుత్ వినియోగదారులు ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేసుకుని సహకరించాలని విజ్ఞప్తి.**

**కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు.**



**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 5**

కొమరోలు మండలంలోని కొమరో లు ,తాతిరెడ్డి పల్లె ఫీడర్లలోని లైన్ల మరమ్మత్తు చేయవలసి ఉన్నందువల్ల ఈనెల 6వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొమరోలు తాతిరెడ్డి పల్లె ఫీడర్లలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లుగా కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు తెలిపారు. విద్యుత్ లైన్లలో ఏర్పడిన సాంకేతిక కారణాల వలన విద్యుత్ సరఫరాకు తరచుగా అంతరాయం జరుగుతున్నదని, అందువల్ల సాంకేతిక లోపాలను నివారించేందుకు వీలుగా ఈ నెల 6వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ లైన్ లపై మరమ్మతు చర్యలు చేపట్టనున్నారని ఆయన చెప్పారు. ఈ కారణంగా కొమరోలు ఫీడర్ పరిధిలోని కొమరోలు, గోపానిపల్లి గ్రామాలకు, తాతిరెడ్డి పల్లె పీడర్ లోని తాతిరెడ్డి పల్లె ,కే బొంతపల్లి, సరవి రెడ్డి పల్లె, పురుషోత్తముని పల్లె గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లుగా ఆయన చెప్పారు .కావున ఆయా గ్రామాలలోని విద్యుత్ వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని విద్యుత్ శాఖకు సహకరించాలని కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం అడిగితే సహించేది లేదు - ప్రత్తిపాటి





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ :**

యడ్లపాడు మండలంలోని వంకాయలపాడు, కారుచోల గ్రామాల మధ్య వున్న సబ్బుల ఫ్యాక్టరీ వల్ల రెండు గ్రామాలలో పలు వ్యాధులకు ప్రజలు గురి అవుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఇటీవల జరిగిన గ్రీవెన్స్ లో శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు నేడు సదరు సబ్బుల ఫ్యాక్టరీని పరిశీలించడం జరిగింది. సబ్బుల ఫ్యాక్టరీ వ్యర్థాల కారణంగా తీవ్ర దుర్వాసన రావటం, ఆ ఆయిల్ వల్ల చుట్టూ వున్న పంట పొలాలు దెబ్బ తినడమే కాకుండా,ఆ వ్యర్థ పదార్థాలు చెరువులో కలుస్తున్నాయని ,ఆ గ్రామాల ప్రజలు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టి కి తీసుకొని వచ్చారు. ఆ ఫ్యాక్టరీని అంతా పరిశీలించిన అనంతరం యడ్లపాడు మండల తహశీల్దారును ఫ్యాక్టరీ యొక్క అనుమతులు గురించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫ్యాక్టరీని స్థాపించి 13 సంవత్సరాలు పూర్తి అయిందని అని ఫ్యాక్టరీ యజమాని ఈ సందర్భంగా తెలిపారు. ఈ పరిశ్రమకు సంబంధించిన ఆయా శాఖలు ద్వారా ఫాక్టరీని తనిఖీ చేయించి, సదరు ఫ్యాక్టరీ వల్ల ఎటువంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి అనే విషయాలపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశించడం జరిగింది.



## టీడీపీ నేత సుందరరావు మృతి పట్ల ప్రత్తిపాటి సంతాపం...



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 05**

పట్టణంలోని, రాగన్నపాలెం కు చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి తండ్రి మద్దుమాల సుందరరావు నిన్న రాత్రి అకాల మృతి చెందడం జరిగింది, ఈరోజు వారింటికి వెళ్లి వారి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజి మంత్రివర్యులు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, జనసేన పార్టీ నాయకులు తోట రాజా రమేష్ ,మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ నెల్లూరి సదాశివరావు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ పీ.శ్రీహరిబాబు



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 05**

పట్టణంలోని 8వ వార్డులో ఉన్న 3వ సచివాలయం ను మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరి బాబు మంగళవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సచివాలయ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. సచివాలయ సిబ్బంది క్రమశిక్షణతో పనిచేసి ఎటువంటి దరఖాస్తులు పెండింగ్ లేకుండా సత్వరం పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని, సచివాలయ సిబ్బంది ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రభుత్వ నుంచి వచ్చే సేవలను కచ్చితంగా ప్రజలకు అందించే బాధ్యత సచివాలయ సిబ్బందిదే అని తెలిపారు. అదే విధముగా పురపాలక సంఘమునకు చెల్లించ వలసిన అన్ని రకాల ఆస్తి పన్నులను తాత్సారం చేయకుండా వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీ హరి బాబు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని అధికారులను ఆదేశించిన: ప్రత్తిపాటి



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 05:**

మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ప్రతి గ్రామంలో పని దినాలను పెంచి, కేంద్ర ప్రభుత్వ నిధులను (మెటీరియల్ కాంపోనెంట్) పెద్ద ఎత్తున సాధించాలని అధికారులకు ప్రత్తిపాటి పుల్లారావు దిశా నిర్దేశనం చేశారు. ఏ పీ ఓలు మరియు టీ ఏ లు పూర్తి స్థాయిలో గ్రామాలలో పని దినాలను కేటాయించడంలేదని ఫీల్డ్ అసిస్టెంట్ లు ప్రత్తిపాటి పుల్లారావు కు అందించిన ఫిర్యాదుల నేపథ్యంలో 3 మండలాలకు చెందిన ఎంపిడిఓలు, ఏపీఓ లు,టి ఎ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పేద వర్గాల ప్రజలకు పని దినాలను పెంచడం వల్ల,కేంద్ర ప్రభుత్వ నిధులను మెటీరియల్ కాంపొనెంట్ రూపంలో పెద్ద ఎత్తున పొంది, గ్రామాలలో మరింత అభివృద్ధిని సాధించాలని తెలియజేసారు. ఈ సమీక్షా సమావేశంలో 3 మండలాల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామేపల్లి సాయిబాబు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కూటమి ప్రభుత్వంపై వైసీపీ 'సోషల్ మీడియా' అనైతిక దాడి

**తప్పుడు పోస్టులు పెట్టినా, వ్యక్తిత్వ హననానికి పాల్పడినా సహించం**

**భావప్రకటన స్వేచ్ఛ గురించి జగన్ మాట్లాడటం సిగ్గుచేటు**

**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 05**

తప్పు చేయడం, తప్పు చేసి బుకాయించటం, తప్పు చేసేవారికి మద్దతుగా నిలవడం వైసీపీ అధినేత జగన్‌కు బాగా అలవాటైన పనులని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి మండి పడ్డారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోని జనసేన, టీడీపీల పై సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, కుటుంబ సభ్యులపై ,మరీ ముఖ్యంగా ఆడబిడ్డలపై ట్రోలింగ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సైతం స్పందించారని .. మళ్లీ పాత పద్ధతుల్లో కుటుంబ సభ్యులను ఇష్టం వచ్చినట్టు సోషల్ మీడియాలో తిట్టేస్తాం అంటే ఇక కుదరదని ... ఏది పడితే అది మాట్లాడుతాం అంటే ఊరుకోమని హెచ్చరించిన విషయం గుర్తు చేశారు.

**తప్పు చేసిన వారికి జగన్ మద్దతా..?..:** కూటమి ప్రభుత్వంపై వ్యూహం ప్రకారం దాడి చేయటానికి వైసీపీ సోషల్ మీడియా ను వినియోగిస్తున్నారని బాలాజి ఆరోపించారు. సోషల్ మీడియాలో తప్పుడు రాతలు రాసిన వారిని, ట్రోలింగ్ చేసిన వారిని చట్ట ప్రకారం అరెస్టు చేస్తే ప్రజాస్వామ్య విలువలంటూ, బావప్రకటకు బంగం వాటిల్లినట్లు జగన్ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారని, తప్పును ఖండించగ పోగా వారికి మద్దతుగా మాట్లాడటం సిగ్గు చేటన్నారు. నీచమైన, దిగజారుడు కంటెంట్ క్రియేట్ చేస్తూ, దాన్ని ట్రోల్ చేస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారని మండి పడ్డారు. గతంలో సోషల్? మీడియాలో? ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టేవారే లక్ష్యంగా కొన్నేళ్ల సీఐడీ అధికారులు పెద్ద ఎత్తున కేసులు నమోదు చేశారని. అరెస్టు చేసి, విచారణ పేరిట వేధించారని గుర్తు చేశారు. అప్పుడు జగన్‌కు గుర్తుకు రాని ప్రజాస్వామ్య విలువలు, భావప్రకటన స్వేచ్ఛ ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. ప్రత్యర్థులపై విమర్శల దాడి చేయడం అనేది వైసీపీ కార్యకర్తలకు వెన్నతో పెట్టిన విద్యని. శారీరకంగా, మానసికంగా వేధిస్తూ పోస్టులు పెట్టడం వారి నైజమని గుర్తు చేశారు. సోషల్ మీడియా సామాన్యుల భావ ప్రకటనకు వేదిక అని దాన్ని కూటమి ప్రభుత్వంలోని పార్టీలపై వాడుకోవడం దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఎవరైనా తప్పుడు పోస్టులు పెట్టినా, వ్యక్తిత్వ హననానికి పాల్పడినా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. జనసేనికులు సైతం నిత్యం అప్రమత్తంగా వ్యవహించి, ఇటువంటి సోషల్ మీడియా పోస్టులపై తగిన సమాధానం చెప్పాలని పిలుపు నిచ్చారు.

# క్యాన్సర్ పై అవగాహన సదస్సు

**కావలి పెన్ పవర్ నవంబర్ 5**

పట్టణంలోని పి.బి.ఆర్ విట్స్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు మంగళవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ శేషయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ "క్యాన్సర్" అన్నది లంగ్ క్యాన్సర్స్ గా, బ్లడ్ క్యాన్సర్ గా, స్కిన్ క్యాన్సర్ వివిధ రూపాలలో ఉంటుందని తెలియజేశారు. ప్రపంచంలో రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్ 'లంగ్ క్యాన్సర్' అని ఈ క్యాన్సర్ గాలి కాలుష్యం, స్మోకింగ్, సెకండ్ హ్యాండ్ స్మోక్ (ధూమపానం అలవాటు లేకపోయినా ఆ అలవాటు ఉన్నవాళ్లు వదిలే పొగ పీల్చడం వలన), కుటుంబ చరిత్ర, తీవ్ర శ్వాసకోశ ఇన్ఫెక్షన్స్, ప్రమాదకర వృత్తుల వలన ఈ వ్యాధులు కలుగుతాయని తెలియజేశారు. ధూమపానం మానుకోవడం, ఇంట్లో లేదా పని ప్రదేశాల్లో పొగ రహిత వాతావరణం ఏర్పాటు చేసుకోవడం, ఆరోగ్య ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా




వ్యాయామం చేయడం, వాయు కాలుష్య నుంచి దూరంగా ఉండడం, రెగ్యులర్ హెల్త్ చెకప్ చేయించడం ద్వారా లంగ్ క్యాన్సర్ నివారించవచ్చని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో విట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేషయ్య, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బయ్య, చీఫ్ మెడికల్ ఆఫీసర్, కన్యాకుమారి పేషంట్ కౌన్సిలర్, పద్మజ కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక



అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి. హరినాథ్, జె.వి.వి. ఉపాధ్యక్షులు హరినారపరెడ్డి, జె.వి.వి. సంయుక్త కార్యదర్శి కల్లయ్య, మండవ వెంకట. రమణయ్య, గాదిరెడ్డి. సభ్యులు అమెరిశెట్టి. హాజరత్తయ్య, శ్రీకీర్తి, ప్రొఫెసర్స్, లెక్చరర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో మహా చండి యాగం

### ఏర్పాట్లను పర్యవేక్షించిన బెల్లంకొండ దంపతులు



**పొదిలి, పెన్ పవర్ నవంబర్ 5**

మండలంలోని కంబాలపాడు గ్రామంలో వేంచేసి ఉన్న అంకాల పరమేశ్వరి దేవస్థానంలో మంగళవారం నాడు మహా చండి యాగం జరిగింది ఈ యాగాన్ని బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు, అంకాల పరమేశ్వరి ఆలయ నిర్వాహకులు బెల్లంకొండ శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతులు సాంప్రదాయబద్ధంగా, పండితుల వేద మంత్రాల తో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు అలాగే ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బెల్లంకొండ దంపతులు శ్రీనివాసరావు, విజయలక్ష్మిలు పర్యవేక్షించారు.

## కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రంను పరిశీలించిన ఆర్డీఓ వంశీకృష్ణ



**కావలి పెన్ పవర్ నవంబర్ 5**

కావలి ఆర్డీఓ వంశీకృష్ణ మంగళవారం రెడ్ క్రాస్ రక్తకేంద్రాన్ని పరిశీలించారు. రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ రక్తకేంద్రంలో నిర్వహించే రక్తపరీక్షలు, వివిధ ఆధునిక యంత్రసామాగ్రిని ఆర్డీఓకు వివరించారు. గత 8 సంవత్సరాలుగా కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రం, రక్తసేకరణలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. పలు మహా నగరాలలో సైతం లేని కాంపోనెంట్ బ్లాక్ ను తమ రక్తకేంద్రంలో పట్టణ దాతలు, జిల్లా రెడ్ క్రాస్ సహకారంతో సమకూర్చుకున్నామని డాక్టర్ రవికుమార్ ఆర్డీఓకు వివరించారు. ఈ సందర్భంగా మొదటిసారి రెడ్ క్రాస్ కు విచ్చేసిన ఆర్డీఓ వంశీకృష్ణ ను రెడ్ క్రాస్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ బాధ్యులు రవిప్రకాష్, కలికి శ్రీహరి రెడ్డి, హరినారప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రాపురం బోయలపల్లిలో పోలంపిలుస్తుంది



**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ నవంబర్ 5**

రైతు సోదరులు ఎరువులు పురుగుమందులు వాడకుండ పృకృతి సహజసిద్ధమైన వ్యవసాయం చేయాలని, ఈ పద్ధతివల్ల ఖర్చులు తగ్గించుకుని దిగుబడి పొందవచ్చని వ్యవసాయ అధికారి కెవి శేషారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వీరభద్రాపురం, బోయలపల్లిగ్రామాలలోని రైతు సేవాకేంద్రాలవద్ద పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలో సాగుచేసిన ప్రత్తి,కంది,మిరప పంటలను క్షేత్ర స్థాయిలో సందర్శించడం జరిగింది. అదే విధంగా కందిలో మచ్చలపురుగు యెుక్క గుడ్లను గమనించీడం జరిగింది. లీటర్ నీళ్ళలో అయిదు మిల్లిమీటర్ల వేపనూనెని పిచికారి ఈ గుడ్లను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వెంకటనారయణ,ఏఈఓ ఎల్ మాల్యాద్రిరెడ్డి,విఏఓ కె,రమేష్ బాబు,రైతులు పాల్గోన్నారు.

## ముస్లిం సంప్రదాయాలకు విరుద్ధంగా సవరణ బిల్లు

### జిల్లా మైనార్టీ సెల్ దేశం పార్టీ నాయకులు రసూల్ విమర్శ

**పొదిలి, పెన్ పవర్ నవంబర్ 5**

ముస్లిం సాంప్రదాయాలకు విరుద్ధంగా సవరణ బిల్లును ప్రవేశపెట్టడం మంచి పద్ధతి కాదని జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ తీవ్రంగా విమర్శించారు మంగళవారం నాడు ఆయన పొదిలిలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెడుతున్న సవరణ బిల్లును తీవ్రంగా ఆక్షేపించారు ముస్లిం మైనారిటీలకు ఇబ్బంది కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వం ఇటువంటి సవరణ బిల్లులను పెట్టడం అనైతికమన్నారు ఇటువంటి విధానాలను తెలుగుదేశం పార్టీ ఖండించడం తోపాటు మైనార్టీ వర్గాలకు వెన్నుదన్నుగా నిలుస్తుంది అన్నారు ముస్లిం వర్గాలకు ఇబ్బంది కలిగించే రీతిలో ప్రవేశపెడుతున్న



ఇటువంటి సవరణ బిల్లులకు రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు వ్యతిరేకంగా ఉంటారన్నారు దేశంలో ముస్లింల బోర్డుకు అనుగుణంగా ఆయా సంస్థలు పని చేస్తున్నాయే తప్ప, ఎటువంటి ఆక్రమణలకు పాల్పడడం లేదన్నారు వాస్తవానికి ముస్లింల ఆస్తులే అధికంగా ఆక్రమణలకు గురయ్యాయని రసూల్ చెప్పారు కేంద్ర రాజధాని ఢిల్లీ, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లోనే ముస్లింల ఆస్తులు ఎక్కువగా ఆక్రమణ రసూల్ స్పష్టం చేశారు ముస్లింలకు సంబంధించిన వ్యవహారాలను చూసే బోర్డుకు అధికారులుగా ముస్లిం వర్గాలే ఉండేవారని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సవరణ బిల్లు ద్వారా ఇతరులు కూడా సీఈవో పోస్టులో ఉండవచ్చనే అధికారాన్ని కల్పిస్తున్నారని రసూల్ తీవ్రంగా ఆక్షేపించారు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఇటువంటి అనైతిక చర్య ముస్లిం వర్గాలను మరింత ఇబ్బందులకు గురి చేయడమే తప్ప, అందులో ఎటువంటి ప్రయోజనం లేదని రసూల్ స్పష్టం చేశారు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ముస్లిం వర్గాల వ్యతిరేక చర్యలకు వ్యతిరేకంగా ముస్లిం మైనారిటీ వర్గాలు పనిచేస్తాయని రసూల్ హెచ్చరించారు.

## బాలికల గురుకుల పాఠశాలకు ట్యూబులైట్స్ బహుకరణ



**ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 5**

నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్ బాలికల గురుకుల పాఠశాలను మండల ఎస్సై బి.శ్రీకాంత్ మంగళవారం సందర్శించి రెసిడెన్షియల్ స్కూల్ నందు గల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయంలో బాలికలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేదుకు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు 10 ట్యూబ్ లైట్స్ ను పోలీస్ డిపార్ట్మెట్ ద్వారా పాఠశాల ప్రిన్సిపల్ కే మాధవికి ఎస్సై బి శ్రీకాంత్ అందజేశారు. బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో ముందుండాలని తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినిలకు తెలియజేశారు ప్రస్తుత రోజుల్లో అన్ని రంగాల్లో బాలికలు ముందు వరుసలో నిలుస్తున్నారని వారికి ఎస్సై బి శ్రీకాంత్ ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ గద్దె.మల్లయ్య, పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి అయిన వెంటనే జలాలు అందచేయాలి

*నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మలతో భేటీ అయిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుములఎకరాకు వెలుగొండ జలాలు అందచేయాలి*

*కంభం చెరువును అభివృద్ధి చేసి పర్యటక కేంద్రంగా మార్చాలి -సగిలేరు వాగు అభిరుద్ధికి నిధులివాలి*

*రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామనాయుడు తో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి*



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 5**

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని మంగళవారం గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తు ముల అశోకరెడ్డి సెక్రటేరియట్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు అంశాలను ,సమస్యలను అశోకరెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించండని కోరారు .గిద్దలూరు నియోజకవర్గంలో వ్యవసాయం సాగునీరు లేక రైతాంగం కేవలం వర్షాల పైనే ఆధారపడుతూ ఇబ్బందులు పడుచున్నారని, వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి అయిన వెంటనే నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు వెలుగొండ జలాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు . అదే విధంగా శ్రీ కృష్ణ దేవరాయలు సతీమణి వరదరాజ మ్మ నిర్మించిన కంభం చెరువు ఆసియాఖండం లోనే ప్రసిద్ధి గాంచిందని ఈ చేరువును అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని, నియోజకవర్గంలో పలు చెరువుల లో పూడికతీతలకు నిధులు మంజూరు చేయాలని కోరారు గిద్దలూరు పట్టణ ప్రజల దుఃఖదాయినిగా మారి ప్రధాన సమస్య అయిన సగిలేరు వాగు పూడికతీత, మరమ్మత్తులు నియోజకవర్గంలో శాశ్వత త్రాగునీటి పరిష్కారానికి కృషి చేయాలని మంత్రికి విన్నపించారు. అశోకరెడ్డి తో పాటు వై. పాలెం ఇంచార్జ్ గూడూరి ఏరిక్సన్ బాబు ఉన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్టు

### ఎస్సై బి నరసింహారావు



**పెన్ పవర్ ,కంభం నవంబర్ 5:**

గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోనికి తీసుకోవడం జరిగింది. కంభం మండలం నల్ల కాలువలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం తెలుసుకున్న ఎస్ఐ నరసింహారావు ఏకకాలంలో దాడులు చేయగా 8 మంది పట్టు పడ్డారు .వారిని అదుపులోనికి తీసుకొని రూ.5540 స్వాధీనం చేసుకోవడం జరిగింది . ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల లో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## అవినీతి రహిత భారతావని నిర్మించాలి

**కావలి పెన్ పవర్ నవంబర్ 5**

మన దేశ ఆర్థిక రాజకీయ మరియు సామాజిక పురోభివృద్ధికి అవినీతి ఒక ప్రధాన అవరోధమని లోక్ ఆదాలత్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని జనతాపేటలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవరణలో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆధ్వర్యంలోని ఆదేశాల మేరకు వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించరు. ఈ సందర్భంగా మాలకొండ రెడ్డి మాట్లాడుతూ అవినీతిని నిర్మూలించడానికి నియంత్రించడానికి కేంద్ర స్థాయిలో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ మరియు సిబిఐ ఉన్నాయి రాష్ట్రస్థాయిలో ఏసీబీ లోకాయుక్త సిఐడి పనిచేస్తున్నాయి ప్రతి పౌరుడు అవినీతిని ప్రోత్సహించకుండా బాధ్యతాయుతమైన పౌరుడుగా సమాజంలో ఎదగాలని కోరారు. లంచం ఇవ్వడం తీసుకోవడం రెండు కూడా నేరమని తెలిపారు బ్యాంక్ మేనేజర్ అజిత్ భాషా మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు కన్నా అవినీతి రహిత సమాజ నిర్మాణానికి పౌర సంస్థలు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు



నిరంతరం కృషి చేయడం ద్వారా ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ క్రెడిట్ ఆఫీసర్ ప్రేమ వర్మ,అడ్మిన్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి, మరియు ఉద్యోగులు ఖాతాదారులు పాల్గొన్నారు.

## విద్యార్ధినీ విద్యార్థులు సక్యతతో మెలగాలి




**పొన్నలూరు పెన్ పవర్ నవంబర్ 5**

పొన్నలూరు ఎస్సై కే. అనుక్ గ్రామంలోని ఎస్సి హాస్టల్ ను మంగళవారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాలబాలికలతో సమావేశమై విద్యార్థినీ విద్యార్థులు సక్యత తో మెలగాలని సూచించారు. స్కూల్లో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలపై శ్రద్ధ వహించాలని, బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగాలని సమాజంలో గొప్ప పేరు ప్రఖ్యాతలు సాధించాలని, తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చాలని కోరారు. ముఖ్యంగా పరిశుభ్రంగా ఉంటూ సీజన్ లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అందరూ పిల్లలు కలిసి,మెలిసి ఉండాలని పెద్దలను గౌరవించాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మంచి నడవడిక, చెడు నడవడిక గురించి వివరించారు. బాల్య వివాహాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాల్లో ఇకనుంచి డిజిటల్ పేమెంట్ ల ద్వారా అన్ని రకాల చెల్లింపులు

**ఇంటి పన్ను, నీటి కొళాయి పన్ను చెల్లింపులు, అన్ని రకాల సర్టిఫికెట్ల జారీకి డిజిటల్ పేమెంట్లు స్వీకరణ.**

**మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల కార్యదర్శులకు ఆదేశాలు జారీ**

**-కొమరోలు ఈ ఓ ఆర్ డి .డి.బ్రహ్మయ్య.**

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 5**

ఇకనుంచి డిజిటల్ పేమెంట్ ల ద్వారా అన్ని రకాల చెల్లింపులు స్వీకరిస్తున్నట్లుగా కొమరోలు ఈ ఓ ఆర్ డి దేవరశెట్టి బ్రహ్మయ్య తెలిపారు. మంగళవారం కొమరోలు లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈవో ఆర్ డి బ్రహ్మయ్య పెన్ పవర్ ప్రతినిధితో మాట్లాడుతూ ఇకనుంచి అన్ని రకాల సేవలకు డిజిటల్ పేమెంట్లు అమలులోకి వచ్చాయని, ఆ మేర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన చెప్పారు. ఇంటి పన్ను నీటి కులాయి పన్ను చెల్లింపులతోపాటు ,అన్ని రకాల సర్టిఫికెట్లు పొందేందుకు ప్రజలు డిజిటల్ పేమెంట్ ల ద్వారా చెల్లింపులు చేయాలని ఆయన తెలిపారు. ఒకవేళ ఎవరైనా నగదు చెల్లించినా, తాము డిజిటల్ పేమెంట్ ద్వారా ప్రభుత్వానికి జమ చేయవలసి వస్తుందని ,అందువల్ల ప్రజలు డిజిటల్ పేమెంట్ లపై అవగాహన పెంచుకొని, డిజిటల్ పేమెంట్ ల ప్రక్రియను కొనసాగించాలని ఆయన తెలిపారు. డిజిటల్ పేమెంట్ లకు సంబంధించిన రసీదు వివరాలు సెల్ఫోన్లకే వస్తాయన్నారు. మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల కార్యదర్శులు ఇకనుంచి డిజిటల్ పేమెంట్ లనే కొనసాగించాలని కోరుతూ ఆదేశాలు జారీ చేశామని బ్రహ్మయ్య తెలిపారు.



# ప్రొఫైలింగ్ యాప్‌లో సమగ్ర సమాచారం పొందుపరచాలి

## మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రవీంద్ర

**కావలి: పెన్ పవర్ నవంబర్ 5**

స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన సమగ్ర సమాచారంను ప్రొఫైలింగ్ యాప్ లో పొందు పరచాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీంద్ర తెలిపారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ జి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కావలి పురపాలక సంఘంలో పనిచేస్తున్న సిబ్బందికి మరియు రిసోర్స్ పర్సన్ లకు ప్రొఫైలింగ్ యాప్ ల పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సంచాలకులు మాట్లాడుతూ, గత కొద్ది సంవత్సరాలుగా మెప్మా లో ఉన్న మహిళా సంఘాలకు సంబంధించిన సమగ్ర సమాచారం ఆన్లైన్లో లేనందువలన ప్రస్తుతం సంబంధిత డైరెక్టర్ మెప్మా గుంటూరు వారి ఆదేశాల మేరకు ప్రొఫైలింగ్ యాప్ నందు నిజమైన సమాచారాన్ని పొందుపరచుటకు ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. మిషన్ డైరెక్టర్ ఆదేశాల మేరకు మహిళా సంఘాలతో జరుగుతున్న పొదుపులు అప్పుల వివరాలతో పాటు గ్రూపు సభ్యులకు సంబంధించిన




ప్రాథమిక, సాంఘిక, మరియు ఆర్థిక నిజమైన సమాచారాన్ని పొందుపరచడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు పేదరికం నుంచి ఉన్నత స్థితిలోకి వచ్చుటకు ఆర్థిక ప్రణాళికను తయారు చేయుటకు ప్రొఫైలింగ్ యాప్ ఎంతగానో వారికి ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతినెల మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను అమ్ముకొనుటకు అర్బన్ మార్కెటింగ్ ద్వారా అవకాశం కల్పిస్తుందని



తెలిపారు. ప్రస్తుతం సమగ్ర సమాచారం నింపుటకు రిసోర్స్ పర్సన్ అందరూ కృషి చేయాలని వారు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, కావలి మున్సిపాలిటీలో ప్రతి సంఘం సభ్యురాలు యొక్క సమగ్ర సమాచారాన్ని సేకరించి ప్రభుత్వ పథకాలు అందరికీ అందే విధంగా ప్రతి రిసోర్స్ పర్సన్ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయిలో పనిచేస్తున్న టి. ఇ. ఐ. బి. అంకయ్య టి. ఇ. ఎస్. ఎస్. కాంతయ్య, ఐటి అంకర్ పర్సన్ శంకర్, సీ.ఎం.ఎం భారతి సి. ఓ. ఎస్ కిరణ్ కుమార్, లక్ష్మీప్రసన్న, శైలమ్మ, డిఇఓడ డిఆర్పి మరియు సెల్ఫ్ గ్రూపుల రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

## దొడ్డవరం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**మద్దిపాడు మండలం దొడ్డవరం పెన్ పవర్ నవంబర్ 5**

మద్దిపాడు మండలంలో దొడ్డవరం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులకు వ్యవసాయ శాఖకు సంబంధించిన వివిధ రకములైన పథకములు గురించి రైతులకు వివరించడం జరిగినది తదుపరి వరి వేసిన పొలములను సందర్శించి ఓరి పైరుకు సంబంధించి సూచనలు చేయడం జరిగినది మండల వ్యవసాయ అధికారి కే రమేష్ బాబు మరియు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ స్పందన పాల్గొన్నారు.

## వైభవంగా నాగులచవితి వేడుకలు





**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, నవంబర్ 5**

పట్టణంలోని శ్రీశిరిడి సాయిబాబా దేవస్థానంలో మంగళవారం నాగులచవితి సందర్భంగా భక్తులు తెల్లవారుజామున నాగేంద్రస్వామి వారికి కార్తీకదీపం వెలిగించి పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి నాగభూషణ పంచామృత రుద్రాభిషేక కార్యక్రమాన్ని ఆలయ అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, భాగ్యలక్ష్మి దంపతులు కుటుంబ సభ్యులు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి మణికంఠ స్వామి తీర్థ ప్రసాదములు భక్తులకు అందజేశారు. అలాగే పట్టణంలోని ప్రధాన రహదారి బొడ్డు చావిడి వద్ద వెలసి ఉన్న నాగశిలలకు భక్తులు విశేషంగా తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ఆయా కమిటీలు పర్యవేక్షించాయి.

## సాగు చేసిన పంటలకు ఇన్సూరెన్స్ తప్పని సరి

**వలేటివారిపాలెం పెన్ పవర్ నవంబర్ 5**

స్థానిక వలేటివారిపాలెం మరియు అంక భూపాలపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఎం. హేమంత్ భరత్ కుమార్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఓ హేమంత్ భరత్ కుమార్ మాట్లాడుతూ ఈ రబీ సీజన్లో సాగు చేసిన వరి, మినుము మరియు శనగ పంటలకు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం క్రింద రైతులు ఇన్సూరెన్స్ ప్రీమియం నగదు చెల్లించి సాగు చేసిన పంటలకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని తెలిపారు. పంటల వారీగా ఇన్సూరెన్స్ వివరములు వరి ఎకరాకు 168 రూపాయలు , మినుము ఎకరాకు 38 రూపాయలు, శనగ ఎకరాకు 56 రూపాయలు పెసర 36 రూపాయలు, వేరుశనగ 60 రూపాయలు చెల్లించాలని వివరించారు. గ్రామ పరిధిలోని రైతు సేవ కేంద్రం లోని వ్యవసాయ మరియు ఉద్యానవన సహాయకులు సంప్రదించి పై తెలిపిన పంటలకు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలిపారు . సాగు చేసిన పంటలకు పంటల బీమా చేయించుకున్నట్లయితే అకాల వర్షాల వల్ల అనావృష్టి వల్ల పంటలు దెబ్బతింటే ఇన్సూరెన్స్ వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మరియు ఉద్యానవన సహాయకులు పి నాగరాజు , సిహెచ్ రవీంద్ర , మరియు రైతులు పాల్గొన్నారు.



## నెట్ కనెక్టివిటీ కాక నిలిచిపోయిన బ్యాంకు లావాదేవీలు

**ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పనిచేయని కొమరోలు లోని యూనియన్ బ్యాంకు.**

**ఇబ్బందులు పడ్డ ఖాతాదారులు. -మధ్యాహ్నం రెండు గంటల నుంచి యధావిధిగా పనిచేసిన యూనియన్ బ్యాంకు.**

**ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో ఉదయం ప్రారంభ సమయంలో కలిగిన స్వల్ప అంతరాయం.**

**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 5**

నెట్ కనెక్టివిటీ కాకపోవటంతో మంగళవారం కొమరోలు లోని యూనియన్ బ్యాంకులో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు లావాదేవీలు నిలిచిపోయాయి. దీనితో ఖాతాదారులు అసౌకర్యానికి, ఇబ్బందులకు గురి అయ్యారు. రోజు వలె ఖాతాదారులు మంగళవారం ఉదయం 10 గంటలకు యూనియన్ బ్యాంకు కు చేరుకున్నారు. అయితే నెట్ కనెక్టివిటీ కావటం లేదని సిబ్బంది తెలియజేయడంతో ఖాతాదారులు చాలా సేపు బ్యాంకు బయట వేచి ఉన్నారు .అయితే గంటలు గడుస్తున్నప్పటికీ నెట్ కనెక్టివిటీ కాకపోవటంతో బ్యాంకు సిబ్బంది బ్యాంకు బయట నోటీసు బోర్డులో నెట్ కనెక్టివిటీ కాకపోవటంతో లావాదేవీలు నిలిచిపోయాయని, ఖాతాదారులకు కలుగుతున్న అసౌకర్యానికి చింతిస్తున్నామంటూ ప్రకటించారు. అయితే మధ్యాహ్నం రెండు గంటల నుంచి లావాదేవీలు యధావిదంగా కొనసాగవచ్చని సిబ్బంది ప్రకటించారు. దీనితో ఖాతాదారులు నిరాశగా వెను జరగవలసి వచ్చింది .అయితే మధ్యాహ్నం రెండు గంటల నుంచి యూనియన్ బ్యాంకుకు నెట్ కనెక్టివిటీ కావడంతో లావాదేవీలు యధావిధిగా కొనసాగాయి .దీనితో ఖాతాదారులు ఊరట చెందారు. కాగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో ఉదయం ప్రారంభ సమయంలో ఓ గంట పాటు నెట్ స్లోగా పనిచేసిందని అయినప్పటికీ ఖాతాదారులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా కార్యకలాపాలు కొనసాగించామని




బ్యాంకు సిబ్బంది తెలిపారు. ఇక కొమరోలు లోని స్టేట్ బ్యాంకులో ఎలాంటి అంతరాయం లేకుండా లావాదేవీలు నిరాటంకంగా సాగాయని ఆ బ్యాంకు సిబ్బంది తెలిపారు.

## స్పెషల్ సమ్మరీ రివిజన్ పై బి ఎల్ ఓ లకు సూచనలు సలహాలు

*ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులు సవరణల ప్రక్రియ చేపట్టాలి*

*ఈనెల 9 ,10,24 25 తేదీలలో బీఎల్ఓ లు పోలింగ్ స్టేషన్లలో విధులు నిర్వహించాలి*

*ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు సవరణలపై దరఖాస్తుల స్వీకరించాలి*

*కొమరోలు లోని తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన బిఎల్ఓ ల సమావేశం*

*బి ఎల్ వో లకు సూచనలు సలహాలు ఇచ్చిన తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి*





**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 5**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 9 10 24 25 తేదీలలో బిఎల్ఓ లు తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లో విధులు నిర్వహించాలని కొమరోలు తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి ఆదేశాలు జారీ చేశారు. ఓటర్ల జాబితాలోచేర్పులు ,మార్పులు, సవరణలు తదితర వాటిపై దరఖాస్తు స్వీకరించేందుకు ప్రభుత్వం స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని, అందులో భాగంగా మండలంలోని బిఎల్ఓ లకు స్పెషల్ సమ్మరీ రివిజన్ పై అవగాహన కల్పించేందుకు మంగళవారం కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలో బిఎల్ఓ లతో సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా తాసిల్దార్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కొమరోలు మండలంలో 41 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని ,ప్రతి పోలింగ్ స్టేషన్ కు బిఎల్ఓ లను నియమించామన్నారు. బి ఎల్ ఓ లు తమకేటాయించిన పోలింగ్ స్టేషన్లలో ఈ నెల 9,10 ,24 ,25 తేదీలలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాలు నిర్వహించి ఓటర్ల జాబితాలో చేర్పులు ,మార్పులు, సవరణలకు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించాలని ఆమె కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన నిర్ణీత ఫారాలలోనే దరఖాస్తుల స్వీకరించాలని ,దరఖాస్తుల స్వీకరణలో ఏవైనా సందేహాలు ఉంటే తమను సంప్రదించాలని ఆమె కోరారు. ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులు సవరణలపై ఏవైనా సందేహాలు ఉంటే ప్రజలకు నివృత్తి చేసి వారికి సహకరించాలని ఆమె కోరారు . కార్యక్రమంలో తాసిల్దార్ భాగ్యలక్ష్మి బీఎల్ఓ లకు పలు సూచనలు సలహాలు చేశారు. ఆ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## చేవూరు, రావూరు రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం





**గుడ్లూరు, పెన్ పవర్, నవంబరు 05:**

మండలం పరిధిలోని చేవూరు, రావూరు రైతు సేవా కేంద్రాల పరిది గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏవో రైతులకు పలు సూచనలు, సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి న్యాచురల్ ఫార్మింగ్ వారు కోడిగుడ్లు, నిమ్మరస ద్రావణం ప్రాముఖ్యతను తయారీ విధానం గురించి రైతులకు వివరించారు. ఒక డజను కోడి గ్రుడ్లను తీసుకొని గాజు సీసాలో ఉంచి ఆ గ్రుడ్లు మునిగేట%ళి%తవరకు నిమ్మరసం ప్రొసి గాలి చొరబడకుండా మూత పెట్టవలెనన్నారు. 10 నుండి 12 రోజుల వరకు ఉదయం సాయంత్రం 5 నిమిషాలు మూత తీసిఉంచి మరలా బిగించాలి. 15 రోజుల తరువాత కోడిగుడ్లు నిమ్మరసంలో కరిగిపోతాయి. తరువాత 500 గ్రాముల బెల్లం ఆద్రావణం లో కలిపి 10 రోజులు మురగబెట్టవలెను తరువాత ఆ ద్రావనాన్ని వడకట్టి 200 గ్రాముల ద్రావనాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి సాయంత్రం వేళల్లో పంటపై పిచికారి చేయాలన్నారు. ఈ ద్రావణం ఒక్క ఎకరాకు సరిపోతుందన్నారు. ఈ ద్రావణం మొక్క ఆరోగ్యంగా పెరుగుదలకు , మొక్క ఆకులోని కనజాలన్ని వృద్ధిచేసి పాతరహరితం ఎక్కువ తయారై ఎక్కువ కిరణజన్య సంయోగక్రియద్వారా మెక్క అభివృద్ధి చెందుతుందని, తదనుగుణంగా నాణ్యమైన పూత కాయ వచ్చి దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో ఏఎంసీ నుండి ఎస్.కె. ఎం. బాషా, గ్రామ సర్పంచులు, నాయకులు గ్రామ వ్యవసాయ సహాయకులు పీ.రఘు, పీ.శైలజ, ఏ.హెచ్.ఏ. ఆర్.చైతన్య , ఎం.గోపి, కమ్యూనిటి న్యాచురల్ ఫార్మింగ్ సిబ్బంది ఎల్ టూ రేవతి , ఐసీఆర్పీ మౌనిక మరియు రైతులు పాల్గొన్నారు.

## పొగాకు పంటకు బదులుగా ఇతర పంటలపై దృష్టి పెట్టండి

### వ్యవసాయ శాఖ అధికారి షేక్. మహమ్మద్





**పెన్ పవర్, కంభం నవంబర్5**

పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగుపై దృష్టి పెట్టాలని వ్యవసాయ శాఖ అధికారి షేక్ మహమ్మద్ తెలిపారు. అర్ధవీడు మండలం కాకర్ల గ్రామంలో రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. వ్యవసాయ అధికారి మహమ్మద్ మాట్లాడుతూ పొగాకు పంట సాగు చేయడం వల్ల ఒక ఉత్పత్తుల వల్ల మనుషుల ఆరోగ్యంపై దుష్ప్రభావాలు ఉంటాయని పొగాకు ఏరియా అధికంగా పెరగడం వల్ల ఎగుమతులు తగ్గి ధరలు పడిపోయి రైతులకు నష్టాలు వచ్చే అవకాశం ఉందన్నారు. కూలీల ఖర్చులు అధికంగా ఉన్నాయని కావున రైతు సోదరులు పొగాకు పంటకు బదులుగా ఇతర పంటలు లేదా చిరుధాన్య పంటలు సాగు చేయడం వల్ల లాభ పడవచ్చు అన్నారు. అంతే కాకుండా భూసారని కూడా పెంపొందించవచ్చు. అని తెలిపారు. ఆ తర్వాత శరణ పంటలో విత్తన శుద్ధి ఎరువుల యాజమాన్యం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## దొడ్డవరంలో వ్యవసాయ సాగు అవగాహన సదస్సు





**మద్దిపాడు మండలం దొడ్డవరం పెన్ పవర్ నవంబర్ 5**

మద్దిపాడు మండలంలో వ్యవసాయ శాఖ వారి ద్వారా దొడ్డవరం గ్రామంలో పొగాకు పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు అయినా మినుము మరియు శనగ పంటలు సాగు చేయు విధానంపై అవగాహన సదస్సు మండల వ్యవసాయ అధికారి కే రమేష్ బాబు ద్వారా నిర్వహించడం జరిగినది. ఈ సంవత్సరము రబీ సీజన్లో పొగాకు సాగు విస్తీర్ణం ఎక్కువ ఎకరాల్లో వేయుటకు రైతులు సిద్ధముగా ఉన్నారు. రైతులు ముఖ్యంగా పొగాకు కొనుగోలు సమయంలో ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ పంటలు అయినా సెనగ మరియు మినుము పంటలు సాగు చేయవలసినదిగా కోరడమైనది ఈ కార్యక్రమంలో దొడ్డవరం గ్రామం విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ స్పందన గడియపూడి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ శిరీష మరియు పొగాకు సాగు చేసే రైతు సోదరులు పాల్గొన్నారు.

## పేదలకు నివేశన స్థలాలు, గృహనిర్మాణాలకై, మంత్రికి విజ్ఞప్తి చేసిన టిడిపి

### చీరాల పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీను

**చీరాల, నవంబర్ 05,పెన్ పవర్**

చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య చొరవతో, చీరాల మున్సిపల్ పరిధిలోని, 33 వార్డులలోని, పేదలకు నివేశన స్థలాలు ఇప్పించి, ఇళ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేస్తూ, తెలుగుదేశం పార్టీ చీరాల పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, మంత్రి పార్ధ సారధికి వినతిపత్రం అందించారు. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వస్తే, పేదలందరికీ గృహాలు నిర్మించి ఇద్దామనే సంకల్పంతో, మంత్రి కి, కలెక్టర్కు, వినతి పత్రాలు అందజేసినట్లు, చీరాల పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాస రావు తెలిపారు. కలెక్టర్ కి కూడా విజ్ఞప్తి చేసి, వినతి పత్రం అందించారు. పేదవారికి నివేశన స్థలాలు కేటాయించి, ఉచిత ఇళ్ల నిర్మాణం చేసి, కా లనీ లుగా అందించిన ఘనత, గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం, అధికారంలో ఉన్న సమయంలో జరిగిందని గుర్తు చేశారు.



# వైసీపీ ప్రముఖులను సన్మానించిన ఇంచార్జ్ దద్దాల



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, నవంబర్ 5**

ప్రకాశం జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంలో భాగంగా మంగళవారం ఒంగోలు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంకు విచ్చేసిన ఉమ్మడి ప్రకాశం జిల్లా రీజనల్ కో-ఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరావు, ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిలను వైసీపీ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ప్రస్తుతం నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులపై పలు విషయాలు చర్చించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌తో పొంచి ఉన్న ముప్పు పై ప్రజలకు అవగాహన కల్పిం చడమే లక్ష్యం

### మానవత సంస్థ చైర్మన్, ప్రముఖ సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్



**చీరాల, నవంబర్ 05, పెన్ పవర్**

ప్లాస్టిక్‌తో పొంచి ఉన్న ప్రమాదం,ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నా యంగా, జనపనార లేదా క్లాత్ సంచులని వినియో గించాల్సిన ఆవశ్యకత పై, ప్రజ లకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా, మానవతా సంస్థ కృ షి చేస్తుందని, సంస్థ ఛైర్మన్, ప్ర ముఖ సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమా ర్ స్పష్టం చేశారు. ఏపీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయం నందు, మంగళ వారం మానవత సంస్థ అధ్య క్షులు అంగలకుదిటి నాగ వీర భద్రా చారి అధ్యక్షతన, జరిగిన కార్యక్రమంలో, పలువురు వక్త లు పాల్గొని, పర్యావరణానికి పాలిథిన్ కవర్లు, చేస్తున్న హాని ని గురించి వివరించారు. అనం తరం జూట్ బ్యాగులు, గుడ్డ సంచులను, సుమారు 100 మందికి ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మానవ త సంస్థ అధ్యక్షులు అంగలకు దిటి నాగ వీరభద్రాచారి, నేష నల్ గ్రీన్ కోర్ కో-ఆర్డినేటర్ పవ ని భానుచంద్రమూర్తి, గీతా సం స్థ అధ్యక్షులు వలివేటి మురళీ కృష్ణ, బత్తుల బ్రహ్మారెడ్డి, వడలి రాధాకృష్ణ, కోట వెంకటేశ్వర రె డ్డి, భాగి కృష్ణమూర్తి తదితరు లు పాల్గొన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో పేద విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ




**చీరాల, నవంబర్ 05,పెన్ పవర్**

రోటరీ క్లబ్ ఆఫ్ చీరా ల, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబా ద్ నార్త్ వెల్జాన్ ప్రాజెక్టు సంయుక్త ఆధ్వర్యంలో, నిరంతరం చేపడుతున్న సేవా కార్యక్రమా లలో భాగంగా, రోటరీ సామా జిక భవనం నందు, కె.జి.ఎం. గరల్స్ హైస్కూల్ లోని,5గురు నిరు పేద విద్యార్థినులకు సైకి ళ్ళు అందజేశారు. కార్యక్రమం లో చందలూరి బాల వెంకటేశ్వ రరావు,పోలుదాసు రామకృష్ణ, బి.హేమంత్ కుమార్, ముప్వ ల వెంకట రమణారావు, దోగు పర్తి వెంకటసురేష్, మామిడాల శ్రీనివాసరావు, జి.వై.ప్రసాద్, చీరాల కృష్ణమూర్తి, జె.పుల్ల య్య నాయుడు, ఉపాధ్యా యులు పి.వెంకటేశ్వర బాబు, ఏ.సుబ్బయ్య, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 8న సర్వసభ్య సమావేశం

**పీసీపల్లి పెన్ పవర్ నవంబర్ 5**

ఈనెల 8న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ. ప్రభాకర్ శర్మ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు అన్ని శాఖల అధికారులు తప్పక హాజరుకానున్నారు. సమావేశానికి హాజరయ్యే ప్రతి ఒక్కరూ స మగ్ర సమాచారం తో హాజరు కావాలని తెలిపారు.

# కూటమి ప్రభుత్వం హయాంలోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### -బాపట్ల జిల్లా ఇన్చార్జి మినిస్టర్ కొలుసు పార్థసారథి









**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల నవంబర్ 5:**

రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు బాపట్ల జిల్లా కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తుందని అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పెంచినట్లు గుర్తు చేశారు అదేవిధంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను క్రమ క్రమంగా నిర్వహిస్తుందని తెలిపారు రెవెన్యూ శాఖ మంత్రి అనగానే సత్య ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో పరుగులు తీస్తుందని అన్నారు గత ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ చంద్రబాబు నాయుడు హయాంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు అదేవిధంగా యువతకు స్వయం ఉపాధి ఉద్యోగ కల్పన కల్పించడం జరుగుతుందన్నారు అమరావతి రాజధానిగా రాష్ట్ర ప్రజల కోరిక మేరకు పూర్తి చేయడం జరుగుతుందన్నారు అదేవిధంగా పోలవరం అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసేందుకు చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని గుర్తు చేశారు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమం అభినందించడమే కోటమే ప్రభుత్వం లక్ష్మని పేర్కొన్నారు. చీరాల శాసనసభ్యులు కొండయ్య మాట్లాడుతూ బాపట్ల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం అభినందనీయమని అన్నారు ఈ సందర్భంగా సలగల రాజశేఖర్ బాబు బాపట్ల జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపడం హర్షించదగిన విషయమని గుర్తు చేశారు. బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు మాట్లాడుతూ బాపట్ల పార్లమెంటు పరిధిలో ఇప్పటికే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు ప్రస్తుతం నియోజకవర్గ పరిధిలోని గుంతలు పడిన రహదారులను బాగు చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తానికొండ దయా బాబు కల్లుగీత కార్మికుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాతా జయప్రకాష్ నారాయణ తెలుగుదేశం పార్టీ పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పల్లం సరోజిని. బాపట్ల పార్లమెంట్ బిజెపి నాయకులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ జనసేన పార్టీ నాయకులు నామన వెంకట శివన్నారాయణ, టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# నైపుణ్య గణన పై శిక్షణ

**పీసీపల్లి పెన్ పవర్ నవంబర్ 5**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఓ ప్రభాకర శర్మ ఆధ్వర్యంలో మంగళవారం "నైపుణ్య గణన" పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభాకర్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటి సారిగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ కల్పన కోసం వారికి అవసరమైన నైపుణ్యాలను మెరుగు పరచుకొనేందుకు కావలసిన అంశాలను గుర్తించడానికి ఎంతో ఉపయోగ పడుతుందని చెప్పారు. సచివాలయ సిబ్బంది ప్రజల వద్దకు వెళ్లిన సమయంలో 15 సంవత్సరాలు నుండి 59 సంవత్సరాలు వారి వద్ద నుంచి సరైన విద్యా అర్హతలు ,ఉద్యోగి అనుభవం, మెరుగైన ఉద్యోగి ఆసక్తులు తధితర సమాచార సేకరించి ప్రభుత్వానికి అందజేసి నిర్మాణ రంగం,ఉత్పత్తి రంగం, సేవా రంగములో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నారు . ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడానికి సహకరించాలని" తెలిపారు. ఏ.పి.యస్.యస్.డి.సి. ఆధ్వర్యంలో మండలం తరుపున శిక్షణ పొందిన పంచాయతీ కార్యదర్శులు మండల పరిధిలోని సచివాలయ సిబ్బందికి నైపుణ్య గణన సర్వే చేయాల్సిన విధానాన్ని చక్కగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార వివరించారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఓ





.ప్రభాకర శర్మ ,పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది హాజరయ్యారు.

# పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన





**దొనకొండ నవంబర్ 05 పెన్ పవర్**

మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ ప్రాంగణము నందు మంగళవారం సాయంత్రం త్రిపురాంతకం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ అస్సాన్ మరియు ఎస్సై కే విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆటో నడిపేటువంటి డ్రైవర్లకు సూచనలు ఇస్తూ మీరు ఓవర్ లోడ్ ఎక్కించుకోవద్దు దానివలన ప్రమాదాలకు గురిచేసి వారి యొక్క ప్రాణాలకి ముప్పు తేవద్దని తెలియపరిచారు అలాగే నిన్న జరిగినటువంటి సంఘటనలో ఆటో బోల్తా పడి ఒక వ్యక్తి మరణించడం జరిగింది. అలాగే త్రిపురాంతకం దగ్గర రెండు బైకులు ఢీకొని ప్రమాదంలో కాలి బొగ్గు పాలయ్యారు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా మీరు తగు సూచనలతో మేము ఇచ్చిన సూచనలుతో మీరు వాహనాలు నడపాలని తెలియపరిచారు అలాగే అపరిచితులు ఎవరైనా మీ దృష్టికి వస్తే రాత్రిపూట వాహనం నడిపే వాళ్ళు మా స్టేషన తెలియపరచి మాకు మీరు వారి యొక్క సమాచారం ఇవ్వాల్సిందిగా తెలిపారు అలాగే డ్రైవర్లంతా యూనిఫామ్ ఏసుకొని బండి కాగితాలు డ్రైవింగ్ లైసెన్సులు తప్పక మీ వద్ద ఉంచుకోవాలని సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్సై కే విజయకుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలి

### ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 5:** జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కోరారు. బాపట్ల జిల్లా రివ్యూ కమిటీ మీటింగ్ లో ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాధవరావు మాట్లాడుతూ బాపట్ల జిల్లా పరిధిలోని అన్ని డిపార్ట్మెంట్లలో షుమారు 70శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయని సదరు ఖాళీగా ఉన్న పోస్టులను ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేయుటకు అవసరమైన చర్యలను వెంటనే తీసుకోవాలని కోరారు. అలాగే రెవెన్యూ/ భూ సమస్యలు/వివాదాలు ఎక్కువగా ఉన్నాయని అందువల్ల పోలీసు కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయని, రెవెన్యూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. బాపట్ల జిల్లాకు సముద్ర తీర ప్రాంతం ఎక్కువగా ఉన్నందున టూరిజం ప్రాంతాలను అభివృద్ధి చేయుట ద్వారా మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ క్లస్టర్ లను ఏర్పాటు చేయుట ద్వారా ఉపాధి అవకాశాలను పెంపొందించాలని ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కోరారు.

# గుడ్లూరు పీ.హెచ్.సీ ని తనిఖీ చేసిన అడిషనల్ డీఎంహెచ్ఓ ఖాధర్ వలి.





**గుడ్లూరు, పెన్ పవర్, నవంబరు 05:**

స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్ఓ డాక్టర్ ఖాధర్ వలి మంగళవారం తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో గల పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం స్థానిక మెడికల్ ఆఫీసర్ పీ.మారుతీరావు అధ్యక్షతన ఆశా డే కార్యక్రమం జరిగినది. జిల్లా కార్యాలయం నుండి అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ ఖాదర్ వలీ పీ.హెచ్.సీ పరిశీలన అనంతరం ఆశా కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో టీబీ వ్యాధి కార్యక్రమములు, లేప్రసి వ్యాధి కార్యక్రమములు మండల పరిధిలో అమలు జరుగుచున్న విధానం ను రివ్యూ చేశారు. టీబీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు కోసం స్పూటం (గళ్ళ పరీక్షలు) శాంపిల్స్ ను సేకరించడం జరగాలని, వారం నుండి జ్వరం, దగ్గు ఉన్న వారి నుండి స్పూటం ను సేకరించి పీ.హెచ్.సీ నందు ల్యాబ్ కు పంపించాలని ఆశా కార్యకర్తలకు వైద్యాధికారి ఆదేశాలు ఇచ్చారు. ముందుగానే ఆ అవగాహన కల్పించి, గల్లా పరీక్షలు చేయడం ద్వారా టీబీ వ్యాధి వ్యాప్తిని అరికట్ట వచ్చునని, ఇతరులకు వ్యాధి వ్యాపించడాన్ని నిరోధించ వచ్చునని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సీ.హెచ్.ఓ భాస్కరరావు, డీపీఎంఓ వెంకటేశ్వర్లు , పీ.హెచ్.ఎన్ వరలక్ష్మి, ఏ.ఎన్.ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఎం.ఎల్.హెచ్.పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్యశాఖ అధికారికి వినతి పత్రం సమర్పించిన 104 సిబ్బంది.....

**సింగరాయకొండ: పెన్ పవర్ నవంబర్ 5**

తమ డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సింగరాయకొండ మండల 104 సిబ్బంది సింగరాయకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాన్నం వంశీధర్ గారికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి 3 నెలలు గా వేతనాలు ఇవ్వలేదు అని తమ కుటుంబాలను పోషించటం చాక కష్టం అవుతుంది అని వాపోయారు.104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చు తో నిర్వహించి ప్రజా దనము వృధాకాకుండా చూడాలి అని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ మరియు డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి. యఫ్ తిరిగి చెల్లించాలి అని 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలి అని డి. యస్సి ద్వారా నియమితులు అయిన సీనియర్ డ్రైవర్ లను కాంట్రాక్టు లో పెట్టాలి అని ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలి అని ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో 104 సంఘ ప్రకాశం జిల్లా కన్వీనర్%ఇ%పైలట్ ఆడకా శ్రీకాంత్ %ఇ% గుంతోటి శ్వేతా పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ఉత్తరంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీమతి కోరెడ్ల విజయ గౌరినే గెలిపించండి - ప్రొ. కె ఎస్ చలం





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం నవంబర్ 5:**రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీడీఫ్ ఎమ్మెల్సీ అభ్యర్ధిగా యూటీఫ్, వివిధ సంఘాలు బలపరిచిన కోరెడ్ల విజయ గౌరీ గారిని గెలిపించాలని ఈ రోజు విశాఖపట్నం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మురళీమోహన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయం చేశారు. ఆరు జిల్లాల నుండి వచ్చిన వివిధ ఉపాధ్యాయ ప్రతినిధుల సమావేశంలో ప్రొఫెసర్ కె ఎస్ చలం గారు మాట్లాడుతూ ఈరోజు ప్రభుత్వ విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, దీనిని కాపాడుకోలేకపోతే రాబోయే కాలంలో దేశాభివృద్ధి కుంటుపడుతుందని పేర్కొన్నారు. ఏ దేశమైనా ముందుకు కదలాలంటే విద్యారంగం కీలకమని తెలుపుతూ, అటువంటి విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలంటే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే నేడు ఉత్తరాంధ్ర మరింత వెనుకబాటులోకే నెట్టబడిందని రాష్ట్ర విభజన చట్టంలోని అంశాలు అమలు కాలేదని తెలుపుతూ ఉత్తరాంధ్ర వాణి చట్టసభల్లో వినిపించాలంటే ఆమెను ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని తెలిపారు.

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలోని ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించడం లేదని తెలిపారు. జీవో 117 ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థలను బలహీనపరుస్తోందని పేర్కొన్నారు. దీనిని నిలవరించారంటే పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీమతి విజయ్ గౌరి గారిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ వర్గానికి పిలుపునిచ్చారు.

ఈ సభలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ ఎంవి ఎస్ శర్మ, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల కార్యదర్శి శ్రీ కాంతారావు, సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్వీ కుమార్, ఐద్వా కార్యదర్శి వై. సత్యవతి, ఉత్తరాంధ్ర అభివృద్ధి ప్రధాన కార్యదర్శి ఎ. అజ శర్మ, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు రాము, చౌదరి రవీంద్ర, నాగమణి, కిషోర్ కుమార్, రెడ్డి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాంస్కృతిక ఉత్సవంలో చింతపల్లి ఈఎంఆర్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**స్టాఫ్ రిపోర్టర్,చింతపల్లి,పెన్ పవర్,నవంబర్ 5:** ఐదవ రాష్ట్రస్థాయి సంస్కృతిక ఉత్సవాలు అరకులో ఘనంగా జరిగాయి. అరకులో జరిగిన వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్రస్థాయిలో అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి కి చెందిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. చింతపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు వివిధ విభాగాల్లో ఎనిమిది బహుమతులు లభించాయి.రాష్ట్రస్థాయి హిందీ డెబిట్ గాను సీనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతిని గుల్లెలి చరణ్ లిఖిత్ పొందగా జూనియర్స్ విభాగంలో కే అమృత ప్రథమ బహుమతి పొందారు. వీరితో పాటు పలువురు బహుమతులు పొందారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈఎంఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు అభినందిస్తున్నారు.గుల్లెలి చరణ్ లిఖిత్ తో పాటు మరొక నలుగురు విద్యార్థులను వివిధ విభాగాలలో ఒడిస్సా లోని భువనేశ్వర్ లో నిర్వహించే నేషనల్ కు పంపిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమానికి జయంత్,హరి,నాయుడు, హర్ష లతోపాటు పాఠశాలలను ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## లంగుపర్తి పీహెచ్సీ లో ఆశా కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం..



**అనంతగిరి, పెన్ పవర్ నవంబర్ 05 :** మండలంలోని లంగుపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మంజు భార్గవి ఆధ్వర్యంలో మంగళవారం ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఆశా కార్యకర్తలకు డాక్టర్ అరుణ్ ప్రకాష్ ద్వారా ఆయుష్ చికిత్స ఉపయోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. డాక్టర్ ఆయూష్ ప్రకాష్ మాట్లాడుతూ బిపి, షుగర్ వంటి వ్యాధులకు ముఖ్యంగా ఇంటి వైద్యం ఎలా ఉపయోగించాలి. దానిలో ఏ మందులు ఆవశ్యకత ఉన్నాయని విషయాలు వివరించడం జరిగింది. అలాగే యోగ, ధ్యానం,వ్యాయమం ఆరోగ్య జీవన విధానాలు గురించి క్లుప్తంగా ఆశా కార్యకర్తలకు వివరించడం జరిగింది. కరపత్రాలు ద్వారా పుస్తకాల ద్వారా గ్రామస్థాయిలో ప్రాథమికంగా వచ్చే వ్యాధులకు హెర్బల్ ప్రోడక్టు ఉపయోగించి ఎలా నయం చేయాలో అందరికీ వివరించడం జరిగింది. కార్యక్రమంలో డి డి ఓ రాకేష్ కుమార్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి,ఎం పి హెచ్ ఈ ఓ సంజీవరావు, ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్లు అందరూ పాల్గొనడం జరిగింది.

# ఘనంగా అమ్మవారికి లక్ష కుంకుమార్చన







**విశాఖ దక్షిణం పెన్ పవర్, నవంబర్ 5:** శ్రీ కనక మహా లక్ష్మి అమ్మవారి దేవస్థానం లొ ప్రతి నెలలో మొదటి మంగళవారం నిర్వహించు లక్ష కుంకుమర్చన పూజ మంగళవారం నిర్వహించారు. ఈ పూజలో కార్యనిర్వాహనాధికారి శ్రీమతి కే. శోభరాణి పాల్గొన్నారు. మరియు ప్రతి మంగళ వారం నిర్వహించు స్వర్ణ పూష్ప అర్చన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలు మరియు వేద పండితులు, అర్చకులు, దేవాలయ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగులచవితి

### నాగుల చవితి సందర్భంగా పుట్టలో పాలు పోసిన నగర మేయర్ దంపతులు



**విశాఖతూర్పు, పెన్ పవర్ నవంబర్ 5:**

నాగుల చవితి నాడు నాగదేవతను పూజించడం మన హిందూ సంప్రదాయమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు పేర్కొన్నారు. మంగళవారం నాగుల చవితి సందర్భంగా ముడసరిలోవ ప్రాంతంలో మేయర్ దంపతులు పుట్టలో పాలు పోశారు.

ఈ సందర్భంగా మేయర్ దంపతులు మాట్లాడుతూ కార్తీక మాసం లో వచ్చే ముఖ్య పండుగలో నాగుల చవితి ముఖ్యమైన ఈ దినమున తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో నాగదేవతను పూజిస్తారని తెలిపారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఇది ఎంతో ఆరాధనీయమైన పర్వదినం. ఈ పండుగను కార్తీక మాసంలో శుక్ల పక్షం చవితి తిథి రోజున జరుపుకుంటున్నారని తెలిపారు. అలాగే నగర ప్రజలను నాగదేవత చల్లగా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు.

# "పివిటీజి" లు జన్ మన్ గృహాల నిర్మాణాలు వేగవంతం చేయాలి.

- మండల గృహా నిర్మాణ శాఖ అధికారి గోవింద్.

**కొయ్యూరు,పెన్ పవర్ నవంబర్ 5:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పివిటిజి లబ్ధిదారులకు మంజూరు చేసిన జన్ మన్ పథకం ద్వారా గృహాల నిర్మాణాలను వేగవంతం చేయాలని మండల గృహ నిర్మాణ శాఖ అధికారి గోవింద్ అన్నారు. ఈ మేరకు మంగళవారం అంతాడ పంచాయితీ శివారు గ్రామాలైన టేకూరాయి, గంపారాయి,తోపాటు మర్రివాడ పంచాయితీలో నిమ్మలగొంది లో పనులు ప్రారంభించిన లబ్దిదారుల గృహాలను డిజిటి అసిస్టెంట్ దినేష్, ఏఈ గోవింద్ లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గృహాల పివిటిజి లబ్ధిదారులు పునాదులు తీసి,రాయి నింపిన నూతన గృహాలను తనిఖీ చేశారు.అనంతరం ఏఈ గోవింద్ వారితో మాట్లాడుతూ... ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను వేగంగా నిర్మిస్తే తక్షణమే తగిన పెమెంట్ బ్యాంకు అకాంట్లో వేస్తామనిఅన్నారు.నిమ్మలగొందిలో నిర్మాణ దశలో ఉన్న 3, అంతాడ పంచాయితీలో మంజూరైన 48 ఇండ్ల లో 16 పునాదులు వేసిన వాటిని పరిశీలించారు. జన్ మన్ ఇండ్ల మంజూరైన వారంతా వేగవంతం చేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంతాడ ఇంజీరిరింగ్ అధికారి సింహాచలం డిజిటల్ అసిస్టెంట్ దినేష్ లు పాల్గొన్నారు.



## వెంకటాద్రిపాలెంలో పొలం పిలుస్తుంది





**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 5**

మండలంలోని ఓగూరు, వెంకటాద్రి పాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో నిర్వహించారు. రాము మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ శాఖ ద్వారా 25 శాతం రాయితీతో రైతు సేవా కేంద్రాలలో శనగలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు తప్పనిసరిగా ట్రైకోడెర్మ విరిడి పౌడర్ తో విత్తన శుద్ధి చేసుకొని విత్తుకోవాలి అని సూచించారు,వ్యవసాయశాఖ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు, ప్రస్తుత రబీసీజన్లో రైతులు పంటలకు భీమా చేసుకోవాలని తద్వారా భీమా వర్తిస్తుందని తెలియజేసారు,ఎకరాకు వరి కి 168,మినుము 38 , శనగ 56, వేరుశనగ 60 ప్రీమియం వరికి డిసెంబర్ 31 లోపల, మిగతా పంటలకు డిసెంబర్ 15లోపల చెల్లించుకోవాలని తెలియజేసారు,తదుపరి మినుము పంట పరిశీలించి మినుము లో రసం పీల్చే పురుగులు ఆశించకుండా మొదటిగా వేప నూనె 10మి. లీ ఒక లీటర్ నీటికి మరియు క్లోరో పైరిఫాస్ 2.5మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని సూచించారు, పై కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ అధికారి షేక్ ఖాసిం, ఒగూరు గ్రామ వ్యవసాయ సహాయకులు కె శరత్ కుమార్, పశు వైద్య సహాయకులు షేక్ షాజహాన్,వెంకటాద్రి పాలెం గ్రామ వ్యవసాయ సహాయకులు నాగరాజు రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# సత్యం మాస్టారు ఇకలేరు

- మాజీ మంత్రి ఉమ్మడి విశాఖ జిల్లా సీనియర్ నాయకులు రెడ్డి సత్యనారాయణ మరణం దిగ్భ్రాంతికరం
- మనం అందరం ముద్దుగా పిలుచుకునే సత్యం మాస్టర్ గారు మన మధ్య లేరు అనే వార్త తీవ్రంగా కలచివేసింది
- మాస్టర్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ సంతాపం తెలిపిన అనకాపల్లి ఎంపీ సీ.ఎం రమేష్










**రిపోర్టర్ పెన్ పవర్ అనకాపల్లి నవంబర్ 5:**అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం పెదగోగాడకి చెందిన మాజీ మంత్రివర్యులు ఉత్తరాంధ్ర సీనియర్ నాయకులు రెడ్డి సత్యనారాయణ మాస్టర్ మంగళవారం ఉదయం ఆయన స్వర్గస్తులయ్యారనే వార్త తీవ్రంగా కలిసి వేసిందని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ తెలిపారు.ఒకే నియోజకవర్గం నుంచి వరుసగా ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నాయకులు అని స్వతంత్ర అభ్యర్థిగా రాజకీయ జీవితం ప్రారంభించిన ఆయన 1983 నుండి 2004 వరకు 5 సార్లు ఎమ్మెల్యే గా మరియు పశు సంవర్ధక మత్స్య పరిశ్రమ శాఖ మాత్యులు గా మరియు రాష్ట్ర అంచనాలు కమీటి చైర్మన్ గా టిటిడి బోర్డు సభ్యులు గా రెండు సార్లు,టిడిపి ఎల్పి రాష్ట్ర ఉపనాయికుడుగా అనేక సేవలందించిన గొప్ప నాయకులు అనారోగ్య కారణాలతో స్వగ్రామం పెదగోగాడలో ఆయన తుదిశ్వాస విడిచారు అనే వార్త తెలిసి ఎంతో బాధించింది అని తెలిపారు.అనకాపల్లి ఎం.పీ కూటమి అభ్యర్థిగా ప్రకటించిన తరువాత మాడుగుల నియోజకవర్గంలో ముందుగా మాస్టర్ ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఎలాంటి ఆడంబరాలకు పోకుండా నిరాడంబర జీవితాన్ని గడిపిన ప్రజల మనిషిగా,ఎక్కడికైనా కాలినడకన, సాధారణ బస్సుల్లోనే ప్రయాణించే ఆయన తీరు ఎందరికో ఆదర్శము అన్నారు.నిరాడంబరత్వానికి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అయిన మాస్టర్ గారు మాడుగుల నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు అని పేర్కొన్నారు.రాజకీయ నాయకులుగా కాకుండా గొప్ప మానవతావాదిగా ఆయన సమాజానికి చేసిన సేవలు అనిర్వచనీయం అని కొనియాడారు.ఈ బాధాకరమైన సమయంలో దేవుడు మనో ధైర్యాన్ని ఇవ్వాలని తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, రెడ్డి సత్యనారాయణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## పాములు కనిపిస్తే హాని చేయకండి.వాసుపల్లి

- ప్రజలందరి పై నాగేంద్రుడు ఆశీస్సులు ఉండాలి
- జీ.వీ.ఎం.సీ స్నేక్ క్యాచర్లకు సమాచారం ఇవ్వండి.
- కుటుంబ సమేతంగా నాగేంద్రుడికి పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 05** :ప్రజలందరిపై నాగేంద్రుడి ఆశీస్సులు ఉండాలని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆకాంక్షించారు.మంగళవారం నాగుల చవితి సందర్భంగా కుటుంబ సమేతంగా వాసుపల్లి గణేష్ కుమార్ పుట్టలో పాలు వేసి నాగదేవ తను ఆరాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగదేవతను ఆరాధించడం మన హిందూ సంప్రదాయమన్నారు. ప్రపంచం లో పశుపక్షాదులన్నీ మానవాళితోపాటు జీవించే హక్కు ఉందన్నారు. పాములు కూడా పర్యావరణంలో భాగమేనన్నారు.వాటిని రక్షిం చుకుంటేనే మానవ మనుగడ సాధ్యమన్నారు. పాములు ఎక్కడైనా కనబడిన వెంటనే వాటికి హాని చేయకుండా జీవీఎంసీ స్నేక్ క్యాచర్లకు సమాచారం అందించాలని కోరారు. కార్తీక మాసం లో వచ్చే ముఖ్య పండుగలో నాగుల చవితి ముఖ్యమైన ఈ దినమున తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో నాగదేవ తను పూజిస్తారని తెలిపారు. ముఖ్యంగా తెలు గు రాష్ట్రాల్లో ఇది ఎంతో ఆరాధనీయమైన పర్వ దినమన్నారు. తన మాతృమూర్తి అమ్మాజీ, సతీమణి ఉషారాణి, సూర్య, సౌందర్యరాశి దంపతులు, చిన్న కుమారుడు సాకేత్ తో కలిసి నాగదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే నగర ప్రజలను నాగదేవత చల్లగా చూడాలని కోరుకున్నట్లు తెలియజేశారు.

## సోలార్ కుంభకోణం దారులకు అండగా ఉంటారా ఎమ్మెల్యే గారు!

- అసెంబ్లీకి వెళ్లి ఆదివాసి సమస్యలపై గళం ఎత్తాలి
- ఎమ్మెల్యేను ప్రశ్నించిన దేవరపల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 5:** గత ప్రభుత్వ కాలంలో 20 కోట్ల 80 లక్షల రూపాయల సోలార్ కుంభకోణం దారులకు కూడా మీరు అండగా ఉంటారా ఎమ్మెల్యే గారు అంటూ అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దేవరపల్లి పంచాయతీ సర్పంచ్ సిరిబాల బుజ్జి బాబు పాడేరు శాసనసభ్యులు మత్స్యరస విశ్వేశ్వర రాజును సూటిగా ప్రశ్నించారు. మంగళవారం సర్పంచ్ బుజ్జి బాబు ఒక ప్రకటన విడుదల చేస్తూ 2014-19 మధ్యకాలంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్తు లేని గ్రామాలకు సోలార్ ప్లాంటేషన్లు ఇవ్వటం జరిగిందని ఆ తర్వాత ఆయా గ్రామాలకు అంచెలంచెలుగా విద్యుత్ కలెక్షన్లు ఇవ్వడం జరిగిందని అయితే గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సోలార్ ప్లాంటేషన్లు ఉన్న గ్రామాల్లోకి కొంతమంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకులు వెళ్లి ఆయా గ్రామాల ఆదివాసీలను మచ్చిక చేసుకుని ప్రలోభాలకు గురిచేసి పెద్ద ఎత్తున సోలార్ ప్లేట్లను,బ్యాటరీలను అక్రమంగా తరలించి విక్రయించినట్లు తెలిసిందని ఈ సోలార్ కుంభకోణం సుమారు 20 కోట్ల 80 లక్షల రూపాయలు అంచనా ఉంటుందని సర్పంచ్ బుజ్జిబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మీకు చిత్తశుద్ధి ఉంటే ఈ మండలం మీద మీకు అభిమానం ఉంటే ఈ కుంభకోణంపై విచారణ చేయించి దోషుల్ని పట్టుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో మండలంలో ఏ అభివృద్ధి పనులు చేశారో చెప్పాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలే అయ్యిందని, అప్పుడే విమర్శలు మొదలుపెట్టేసారని, ఇక్కడ విమర్శలు చేయటం కాదు మీకు చేతనైతే అసెంబ్లీకి వెళ్లి ఆదివాసీ సమస్యలపై గళమెత్తలని బుజ్జి బాబు ఎమ్మెల్యేకు డిమాండ్ చేశారు. చౌకబారు విమర్శలు చేసి సమాజంలో చులకన కాకండి అని, మీ చుట్టూ ఉన్న వాళ్ళలో ఎంతమంది నిజాయితీపరులో ముందు తెలుసుకోండి అని హితవు పలికారు.

## ఆదివాసి ఆవేదన దీక్షకు మద్దతు.

గిరిజన సంఘం రాష్ట్ర కమిటి.



**అరకులోయ పెన్ పవర్ 5:**గిరిజన ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో జిఓ 3 చట్టబద్దత చేయాలని. ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలని. మంగళవారం అరకులోయ ప్రధాన రహదారిలో తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద ఆదివాసీ ఆవేదన దీక్షలకు ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర జిల్లా కార్యదర్శి పి.బాల్దేవ్ మండల అధ్యక్షులు జి.చిన్న బాబు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. వారు స్థానిక పాత్రికేయులతో మాట్లాడాతూ

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నవంబర్ 11 తేది నుండి జరిగే అసెంబ్లీ సమావేశాలో జిఓ నంబర్ 3 చట్ట బద్దటకు చట్టం చెయ్యాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలకు సన్నాహాలు చేస్తుందని. మెగా డీఎస్సీ ద్వారా ఆదివాసీలకు న్యాయం జరగదని తక్షణమే స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చెయ్యాలని వారు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి అరకు ఎన్నికల ప్రచార సభలో జిఓ నెంబర్ 3 స్పెషల్ డీఎస్సీ పై ఇచ్చిన హామీని అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు.

ఈ దీక్షలో పీ.నందో, ఉద్యోగ సంఘం నాయకులు, నిరుద్యోగ యువత, గిరిజన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విషమంగా పారిశ్రామిక వేత్త బి.వి.రామారావు ఆరోగ్యం





- వయోభారం కారణంగా మందగించిన అంతర్గత అవయవాల పనితీరు
- మెడికవర్ ఆస్పత్రిలో కొనసాగుతున్న చికిత్స
- చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కోరుకున్న మొట్ట మొదటి వ్యక్తి బి.వి.రామారావు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం నవంబర్ 5:** ప్రముఖ పారిశ్రామికవేత్త బి.వి.రామారావు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. ఆయన వయసు 80 సంవత్సరాలు పైబడడంతో అంతర్గత అవయవాలు సహకరించడం లేదని మెడికవర్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ఇదే విషయమై ఆయన కుమారుడు బి.వి.రామ్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర ను కలిగి ఉన్న బి.వి.రామారావు..1994 డిసెంబర్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కోరుకున్న మొట్ట మొదటి వ్యక్తి అని రామ్ పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రగతి కోసం కోట్ల విజయభాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఎన్నో డిమాండ్లు సాధించారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయినప్పుడు 3% స్టాంప్ డ్యూటీ వేస్తే పోరాడి ఆ స్టాంప్ డ్యూటీని రద్దు చేయించారని, పారిశ్రామిక ప్రగతి కోసం ఎంతో దోహదపడ్డారని, నాడు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ 200 కిలోమీటర్ల పరిధిలో ఆర్డర్లు ఇవ్వాలని సిఎండి జె.మెహరా హయాంలో పోరాటం చేసి విజయం సాధించారన్నారు. తమ తండ్రి వల్ల ఎంతోమంది లబ్ది పొందారని రామ్ ఈ సందర్భంగా ప్రస్తావించుకున్నారు. ఆయన ఆరోగ్యం విషమంగా ఉందని అభిమానులు, శ్రేయోభిలాషులకు తెలియజేస్తున్నామన్నారు.

**చంద్రబాబు కోసం పనిచేయడానికి మా నాన్న నా స్ఫూర్తి**

చంద్రబాబు కోసం పనిచేయడానికి మా నాన్న నా స్ఫూర్తి, చంద్రబాబుతోనే పారిశ్రామిక అభివృద్ధి సాధ్యం అని నమ్మానని రామ్ తెలిపారు. అందుకే 2024 ఎన్నికలలో ఎట్టి పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలనే.. మా నాన్న లక్ష్యాన్ని నిలబెట్టడం కోసం వైయస్ జగన్మోహన్ రెడ్డి పై తిరుగుబాటు చేశానని తెలిపారు. ఈ క్రమంలోనే 9 పాటలు రాయించి ప్రజల్లో చైతన్యాన్ని కల్పించానని.. అలాంటి తమ తండ్రి పరిస్థితి విషమంగా మారడంతో దుఃఖాన్ని భరించలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.

# సర్పంచ్ వనపల కాసులమ్మ సారాధ్యంలో మంచినీటి కుళాయిల ప్రారంభం







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్05:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచులా పంచాయతీలో పలు గ్రామాలలో స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ వైసిపి నాయకులు కూటమి నాయకుల సమక్షంలో మంచినీటి కుళాయిలను ప్రారంభించారు.ఈతల బంధ గ్రామంలో జల జీవన్ మిషన్ ద్వారా,గున్న మామిడి వీధి గ్రామంలో పంచాయతీ నిధులతో ఏర్పాటుచేసిన మంచినీటి కొళాయిలను స్థానిక సర్పంచ్ కాసులమ్మ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.మంచినీటి కొళాయిలను సక్రమంగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్లంగి శ్రీధర్, వార్డు సభ్యులు వంతల చిలకమ్మా, కొర్ర రఘునాథ్,వైసిపి నాయకులు గెమ్మెలి జోగిరాజు,వనపల రాజేష్,కంకిపాటి నడిపి పడాల్,ఎస్ లక్ష్మణరావు,అరడ సత్తిబాబు,జానకిరామ్,నర్సి కృష్ణ, కూటమి నాయకులు పి కొండబాబు,గొర్లె వీర వెంకట్,కొయ్యం బాలరాజు,రఘువంశీ,భూపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు: ఎంపీ శ్రీ భరత్







**విశాఖదక్షిణం పెన్ పవర్ నవంబర్ 5:**నాగుల చవితి సందర్భంగా విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ మతుకుమిల్లి జగదాంబ జంక్షన్లో ఉన్న ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భాన్ని ఆయన మాట్లాడుతూ నాగదేవత పూజలో పాల్గొని ప్రజా శ్రేయస్సు కోసం ప్రార్థన చేశామని తెలిపారు..

ఆయనతో పాటు టీడీపీ విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు గండి బాబ్జీ, విశాఖ దక్షిణ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి సీతంరాజు సుధాకర్, 31వ వార్డు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీటీసీ పసుపులేటి నాగమణి



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, నవంబర్ 5:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పర్యటనకు ఈనెల 4వ తారీఖు సోమవారం విచ్చేసిన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మరియు జిల్లా ఇన్చార్జ్ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని గూడెం కొత్త వీధి మండలం జీకే వీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి తో పాటు మర్యాదపూర్వకంగా కలిశారు. పలు మండల సమస్యలను వివరించి సమస్యల పరిష్కారాన్ని కృషి చేయాలని కోరారు.

## ప్రొఫెసర్ పి.ప్రేమానందం కు అభినందనలు తెలిపిన ఏయూ విద్యార్థి నాయకులు



**విశాఖతూర్పు, పెన్ పవర్ నవంబర్ 5:** పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ హెచ్. ఓ. డి ప్రొఫెసర్:పి.ప్రేమానందం గారిని మర్యాదపూర్వకంగా కలిసి భగవద్గీత ఒక అవలోకన అనే పుస్తకాన్ని అందజేసి రీసెర్చ్ స్కాలర్ హాస్టల్ చీఫ్ వార్డెన్ గా నియమితులైనందుకు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి: యు. నాగరాజు మాట్లాడుతూ రీసెర్చ్ స్కాలర్ హాస్టల్ విద్యార్థులకు హాస్టల్ లో ఏటువంటి ఇబ్బందులు రాకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రొఫెసర్: ప్రేమానందం సానుకూలంగా స్పందించి కచ్చితంగా విద్యార్థులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని ఎటువంటి ఇబ్బందులు రాకుండా విద్యార్థులకు హాస్టల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించి విద్యార్థుల అభ్యున్నతి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ కమిటీ నాయకులు జె.అభిషేక్, కె. శివ రాజ్ కుమార్, కె.కంజీరా, శివా రెడ్డి,సందీప్, నూతన్ పాల్గొన్నారు.

## జీఓ నెంబర్-3 చట్టబద్ధతకై అసెంబ్లీలో తీర్మానించాలి.

ఆదివాసీ గిరిజన సంఘం.




**అరకు లోయ పెన్ పవర్ 5:**రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జనరల్ డీఎస్సీతో పాటు ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని జీఓ -3 చట్టబద్ధతపై కల్పించాలని గిరిజన సంఘం అల్లూరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అరకులోయలో నిరసన వ్యక్తం చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ జీఓ-3 చట్టబద్ధత కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని. రాష్ట్రంలో జనరల్ డీఎస్పీ నోటిపికేషన్ విడుదల చేస్తున్నా నేపథ్యంలో ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ కూడా విడుదల చేయాలని. ఆదివాసులకు 100 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని. నవంబర్ 11 తేదీ నుండి జరగనున్న అసెంబ్లీ సమావేశంలో ఆదివాసులకు 100 రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.

గిరిజన గురుకులాలు,గిరిజన సంక్షేమ వసతి గృహాల నిర్వహణ అక్షయపాత్ర ఫౌండేషన్ కు అప్పగిస్తే నష్టం జరుగుతుందని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘం మండల అధ్యక్షులు జి చినబాబు,మగ్గన్న,ప్రసాద్, కృష్ణ, రాజు, శిరలాల్, జానీబాబు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.